



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 248 | శనివారం 28 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


### జీహెచ్ఎంసీ చట్టం స్థానంలో

## కోర్ అర్బన్ చట్టం

- కార్యాలయాల పనులు వేగవంతం చేయాలి
- ఎంఏయూడీ పరిధిలోకి ఓఆర్ఆర్ లోపలి రోడ్లు
- చెరువులు, కుంటల అభివృద్ధి, సుందరీకరణ పనులకు ప్రాధాన్యత
- పురపాలకశాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




హైదరాబాద్- సూర్య వాస్తవం

ఔటర్ రింగురోడ్డు పరిధిలోని (కోర్ అర్బన్) మూడు కార్పొరేషన్లకు వర్తించేలా గ్రేటర్ హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ) చట్టం స్థానంలో కోర్ అర్బన్ చట్టాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అనుమతులు, రుసుములు, అభివృద్ధి పనుల నిర్వహణ, ఇతర వ్యవహారాలన్నింటికి ఆ చట్టమే ఆధారంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రభుత్వం - మిగతా 2లో..

### తెలంగాణలో రెండో సీటుపై

## కాంగ్రెస్ ఉత్కంఠ

- రాజ్యసభ ఎన్నికలపై కాంగ్రెస్ ప్రత్యేక కసరత్తు
- సామాజిక సమీకరణాల కన్నా 'ఫైర్‌పవర్' ఉన్న నేతలకే ప్రాధాన్యం
- పలు రాష్ట్రాల్లో సీట్ల కోసం తీవ్రంగా లాబీయింగ్ చేస్తున్న ఆశావహులు
- అభ్యర్థుల ఎంపికపై అధిష్ఠానందే తుది నిర్ణయం



హైదరాబాద్ - సూర్య వాస్తవం

పది రాష్ట్రాల్లోని 37 రాజ్యసభ స్థానాలకు మార్చి 16న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ఈ ఎన్నికల్లో బీజేపీ అధిక స్థానాలు గెలుచుకోవడం ఖాయంగా కనిపిస్తుండగా, కాంగ్రెస్ పార్టీకి కేవలం ఐదు సీట్లు దక్కే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో, పరిమిత సంఖ్యలో ఉన్న స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ తీవ్రంగా కసరత్తు చేస్తోంది. ఈసారి సామాజిక సమీకరణాల కంటే, ప్రభుత్వానికి గట్టిగా గళం వినిపించే 'ఫైర్‌పవర్' ఉన్న నేతలకే పెద్దపీట వేయాలని పార్టీ అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్‌కు రెండు సీట్లు దక్కే అవకాశం ఉండటంతో ఇక్కడ పోటీ ఆసక్తికరంగా మారింది. ఒక రాజ్యసభ స్థానం గెలవాలంటే 40 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. కాంగ్రెస్‌కు 66 మంది సొంత ఎమ్మెల్యేలతో పాటు, ఒక లెఫ్ట్, ఏడుగురు ఎంఐఎం ఎమ్మెల్యేల మద్దతుతో బలం 74కు చేరింది. దీంతో ఒక సీటు సులభంగా గెలుచుకోనుంది. అయితే, రెండో సీటు కోసం బీఆర్ఎస్‌తో గట్టి పోటీ తప్పకపోవచ్చు. బీఆర్ఎస్‌కు 36 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 8 మంది ఉన్నారు. ఇక్కడి నుంచి సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ సుప్రీంకోర్టు - మిగతా 2లో..

### హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా

## జస్టిస్ లీసా గిల్

- కొలీజియం సిఫార్సు



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్‌ను నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుశ్రుత్ అరవింద్ ధర్మాధికారినిని మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించాలని సిఫార్సు చేసింది. ఈ మేరకు ఈ నెల 26న జరిగిన సమావేశంలో కొలీజియం ఈ నిర్ణయం తీసుకుంది. - మిగతా 2లో..

## కొత్త సిఎస్‌గా సాయిప్రసాద్

### - నేడు సచివాలయంలో బాధ్యతలు స్వీకరణ

అమరావతి- సూర్య వాస్తవం

రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్ శనివారం బాధ్యతలు స్వీకరిరచనున్నారు. ప్రస్తుత సిఎస్ విజయానంద్ శనివారం పదవీ విరమణ చేస్తున్న నేపథ్యంలో ఆయన నురచి సాయిప్రసాద్ సచివాలయంలో స్వీకరించను న్నారు. గత నవంబర్‌లోనే విజయానంద్ పదవీ కాలాన్ని మూడు నెలలపాటు పొడిగిస్తూ ఫిబ్రవరి 28 నురచి సాయిప్రసాద్ కొత్త సిఎస్‌గా బాధ్యతలు స్వీకరిస్తారని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిరదే. ప్రస్తుతం జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా,



ముఖ్యమంత్రికి ఎక్స్ అఫీషియో స్పెషల్ సిఎస్‌గా సాయిప్రసాద్ విధులు నిర్వహిస్తున్నారు. శనివారం ఉయదం 11.33 గంటలకు - మిగతా 2లో..

## ఆప్కోకు స్కోచ్ అవార్డు

### - మంత్రి సవిత

అమరావతి- సూర్య వాస్తవం



ఆప్కోలో డిజిటిలైజేషన్ విధానం అమలుకు స్కోచ్ అవార్డు లభించిందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి - మిగతా 2లో..

### ఈ ఏడాది చివరికి

## 10 లక్షల పైగా గృహ ప్రవేశాలు చేస్తాం

- అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రకటన
- ఈ ఏడాది డిసెంబర్ నాటికి 10 లక్షల ఇళ్లు లబ్ధిదారులకు అందజేత
- నిరుపేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల స్థలం ఉచితం
- రైతు సంక్షేమమే లక్ష్యంగా వ్యవసాయాభివృద్ధికి ఐదు సూత్రాల అమలు
- లక్ష కోట్లతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలు
- ఏలూరులో ప్రపంచంలోనే అతిపెద్ద కోకో సిటీ ఏర్పాటు




అమరావతి- సూర్య వాస్తవం

రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సొంతింటి కలను నిజం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ దిశగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నేడు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా గృహ నిర్మాణం, వ్యవసాయ శాఖల పద్దులపై జరిగిన చర్చలో సీఎం ప్రసంగించారు. ఈ ఏడాది చివరి నాటికి రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 10 లక్షలకు పైగా ఇళ్లకు గృహ ప్రవేశాలు జరిపిస్తామని ఆయన సభలో ప్రకటించారు. ఇప్పటికీ ఇళ్లు లేని నిరుపేదలు ఎవరైనా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**2029 నాటికి అందరికీ ఇళ్లు**

రాష్ట్రంలో ఏ ఒక్క పేద కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే తమ ధ్యేయమని సీఎం తెలిపారు. రాయచోటి నుంచి ఇప్పటికే 3 లక్షల ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించామని, ఈ ఏడాది ఉగాది నాటికి దాదాపు 3 లక్షల

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి



### రెడ్ బుక్‌లో జగన్ పేరు ఉందో, లేదో

## త్వరలో తెలుస్తుంది

- గత ప్రభుత్వంలో తప్పులు చేసిన అధికారులు, నాయకులను వదిలిపెట్టేది లేదన్న లోకేశ్
- తిరుమల లడ్డూ కల్తీపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులకు క్షమాపణ
- చిన్నారుల సోషల్ మీడియా వాడకంపై 90 రోజుల్లో బలమైన ఫ్రేమ్‌వర్క్
- 75 ఏళ్ల వయసులోనూ 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తారని ప్రశంస

2లో

### ఏపీలో పాలు,

## నీళ్లు కూడా ప్రాణాంతకమే



- చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వరుస మరణాలని జగన్ ఆరోపణ
- శ్రీకాకుళం, రాజమండ్రి ఘటనలతో డజనుకు పైగా మృతి చెందారని వెల్లడి
- గత 14 నెలల్లో 900 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ఆవేదన
- ప్రభుత్వం వెంటనే మేల్కొని చర్యలు చేపట్టాలని డిమాండ్

2లో

### జీహెచ్ఎంసీ చట్టం స్థానంలో

# కోర్ అర్బన్ చట్టం

(మొదటి పేజీ తరువాయి)

మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో ఒక స్థానం కోసం టీఎస్ సింగ్ డియో, మోహన్ మార్కం వంటి దాదాపు 20 మంది నేతలు పోటీ పడుతున్నారు. హరియాణాలో కూడా ఒకే సీటు ఉండటంతో రాజ్ బబ్బర్, పవన్ ఖేరా, సుప్రియా శ్రీనతే వంటి వారు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు సీనియర్ నేత ఆనంద్ శర్మ వైపు మొగ్గు చూపుతుండగా, మాజీ సీఎం వీరభద్ర సింగ్ భార్య ప్రతిభా సింగ్ కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం కాంగ్రెస్ అధిష్ఠానానిదే. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చర్చించి ఈ వారాంతంలోగా అభ్యర్థుల జాబితాను ఖరారు చేసే అవకాశం ఉంది. దీంతో ఎవరికి అవకాశం దక్కుతుందనే దానిపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

### హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా

# జస్టిస్ లీసా గిల్

(మొదటి పేజీ తరువాయి)

'పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీ చేయాలని, ఖాళీ ఏర్పడే తేదీ నుండి ఆ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆమెను నియమించాలని కొలీజియం నిర్ణయించింది' అని తీర్మానం పేర్కొంది. అయితే ప్రస్తుతం ఆమె ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయి, న్యాయమూర్తిగా వ్యవహరిస్తారు. దాదాపు రెండు నెలల తరువాత, ఏప్రిల్ 25న ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పదవీ విరమణ చేసినప్పుడు, ఆమె ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరిస్తారు. జస్టిస్ లీసా గిల్ ముందస్తు బదిలీ కొలీజియం ప్రకటించిన కొత్త విధానానికి అనుగుణంగా ఉంది. కొత్త విధానం ప్రకారం, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించడానికి ప్రతిపాదించబడిన న్యాయమూర్తిని ఖాళీ ఏర్పడటానికి రెండు నెలల ముందు బదిలీ చేయొచ్చు. తద్వారా కొత్త ప్రధాన న్యాయమూర్తి అధికారికంగా బాధ్యతలు స్వీకరించే ముందు హైకోర్టు పనితీరు, పరిపాలనా వ్యవహారాలపై న్యాయమూర్తి సుపరిచితుడయ్యేలా చేయడమే దీని ఉద్దేశం. జస్టిస్ లీసా గిల్ పంజాబ్ విశ్వవిద్యాలయంలోని న్యాయ విభాగంలో పూర్వ విద్యార్థి, అక్కడి నుండి బిఎ ఎల్ఎల్‌బి (మూడు సంవత్సరాలు), ఎల్ఎల్ఎం పట్టా పొందారు. ఆమె 1990లో న్యాయవాదిగా చేరి పంజాబ్, హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. ఆమె క్రిమినల్, సివిల్, సర్వీస్, రెవెన్యూ, రాజ్యాంగ విషయాలతో సహా వివిధ రకాల కేసులను వాదించారు. అనేక సంవత్సరాలు చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంతానికి, అలాగే కొన్ని బోర్డులు, కార్పొరేషన్లకు ప్రాతినిధ్యం వహించారు. 2014 మార్చి 31న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

# కొత్త సిఎస్‌గా సాయిప్రసాద్

(మొదటి పేజీ తరువాయి)

సాయిప్రసాద్ నూతన సిఎస్‌గా పదవీ బాధ్యతలు చేపడతారు. 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన సాయిప్రసాద్ ఎంటెక్ పట్టభద్రులుకాగా 1991 సెప్టెంబరు 15న సివిల్ సర్వీసెస్‌కు ఎరపికై 1992 జూన్ నుండి 1993 మే వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వరంగల్ అసిస్టెంట్ కలెక్టర్‌గా పని చేశారు. అనంతరం 1993 సెప్టెంబరు నుండి 1995 ఏప్రిల్ వరకు పాడేరు అసిస్టెంట్ కలెక్టర్‌గా, 1995 ఆగస్టు నుండి 1997 మార్చి వరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌గా పనిచేశారు. అనంతరం 1997 మే నుండి 1998 ఆగస్టు వరకు కడప జాయింట్ కలక్టర్‌గా, 2000 జూలై నుండి 2003 జూన్ వరకూ కర్నూల్ కలెక్టర్‌గా, 2003 జూన్ నుండి 2003 అక్టోబరు వరకు చిత్తూరు జిల్లా కలక్టర్‌గా పనిచేశారు. 2003 అక్టోబరు నుండి 2004 ఆగస్టు వరకు ఎపి ట్రాన్స్‌కో జెఎండిగా, 2004 ఆగస్టు నుండి 2006 మే వరకు ఇపిడిపిసిఎల్ సిఎండిగా, 2006 మే నుండి 2010 ఫిబ్రవరి వరకు ఎపి సిపిడిసిఎల్ సిఎండిగా విధులు నిర్వహిరచిన ఆయన 2010 ఫిబ్రవరి నుండి 2011 అక్టోబరు వరకు ఎపి హౌసింగ్ బోర్డు వైస్‌చైర్మన్‌గా పని చేశారు.అనం తరం 2011 అక్టోబరు నుండి 2014 జూన్ వరకు కేంద్ర ప్రభుత్వ ఇంధనశాఖ సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు. తదుపరి 2014 జూన్ నుండి 2016 ఫిబ్రవరి వరకు ముఖ్యమంత్రి కార్యాలయంలో కార్యదర్శిగా, ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. 2020 జనవరి నుండి 2022 ఫిబ్రవరి వరకు ఎపి సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రవేట్ లిమిటెడ్‌కు సిఎండిగా, ఇంధనశాఖ ఎక్స్ అఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీగాను పని చేశారు. అనంతరం 2022 ఫిబ్రవరి నుండి 2024 జూన్ వరకు భూపరిపాలన ముఖ్య కమిషనర్‌గా పనిచేశారు.

# ఆప్కోకు స్కోచ్ అవార్డు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో చేనేత రంగ అభివఅద్ధికి పెద్ద పీట వేస్తూ వస్తోందని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేతన్నలకు వ్యక్తిగతంలో ఆర్థికభరోసా కలిగించేలా సంక్షేమ పథకాలు అమలుతో పాటు వారికి ఏడాది పొడవునా ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో పలు సంస్థలతో ఒప్పందాలు చేసుకుంట్లు తెలిపారు. ముఖ్యంగా చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచే లక్ష్యంతో ఆప్కోను బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో ఆప్కోలో డిజిటిలైజేషన్ చేపట్టామని తెలిపారు. ఫోన్ పే ద్వారా వస్త్రాలు కొనుగోలు, విధుల్లో పారదర్శకతకు ముఖాధారిత హాజరు, కొనుగోలు చేసిన వస్త్రాలకు కంప్యూటర్ బిల్లింగ్ వంటి ఎన్నో డిజిటల్ విధానాలను ప్రవేశపెట్టామని వెల్లడించారు. ఈ కామర్స్ సంస్థల ద్వారా వినియోగదారుల ఇళ్లకు నేరుగా చేనేత వస్త్రాలను ఆప్కో ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నామన్నారు. ఆప్కోలో చేపట్టిన సంస్కరణలతో అమ్మకాలు పెరిగాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆప్కో చేపట్టిన డిజిటిలైజేషన్‌కు స్కోచ్ అవార్డు లభించిందని తెలిపారు. గతేడాది రాష్ట్రంలో చేనేత, హస్త కళల ఉత్పత్తులకు ఏడు ఓడీ ఓపీ అవార్డులు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.

**అసెంబ్లీలో స్టాళ్లకు విశేష స్పందన**

బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత స్టాళ్లకు విశేష స్పందన లభించిందని మంత్రి సవిత తెలిపారు. ఈ నెల 19వ తేదీన అసెంబ్లీ స్పీకర్ సిహెచ్.అయ్యన్నపాత్రుడు ఈ స్టాళ్లను ప్రారంభించారని తెలిపారు. ప్రఖ్యాతగాంచిన పొందూరు షర్ట్ లు, పంచెలు, కండువాలు, మాధవవరం, వెంకటగిరి, ధర్మవరం, రాజమండ్రి, ఉప్పాడ, బందరు, మానపల్లి పట్టు, సాధారణ చీరలతో పాటు రెడీమేడ్ దుస్తులను ఈ స్టాళ్లలో అమ్మకానికి పెట్టినట్లు పేర్కొన్నారు. ఆకర్షణీయమైన రంగుల్లో ఉన్న చేనేత చీరలు, షర్టులు, మోడి జాకెట్ల కొనుగోలుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వారి అనుచరులు, అధికారులు ఆసక్తి చూపారన్నారు. వారం రోజుల పాటు నిర్వహించిన స్టాళ్లలో రూ. 35 లక్షలకు పైగా అమ్మకాలు జరిగాయన్నారు.

### తెలంగాణలో రెండో సీటుపై

# కాంగ్రెస్ ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న 99 రోజుల కార్యక్రమంలో మున్సిపల్ శాఖ పరిధిలో చేపట్టే పనులను తొలుత చేపడతామని సీఎం తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కోర్ అర్బన్ ఏరియాలో పారిశుద్ధ్యానికి ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలని ఆయన సూచించారు. పలు ప్రాంతాల్లో చెత్త ఎక్కడ వేయాలో తెలియక ప్రజలు ఖాళీ ప్రదేశాల్లో వేస్తున్నారని గుర్తు చేశారు. అందువల్ల ముందుగా చెత్త వేయాల్సిన ప్రాంతాలను గుర్తించి అక్కడ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ తర్వాత నిర్దేశిత ప్రాంతాల్లో కాకుండా ఇష్టారీతిగా ఎక్కడిపడితే అక్కడ చెత్త వేసే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కోర్ అర్బన్ ఏరియాలోని రోడ్ల నిర్మాణం విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. ఉపాధిహామీ కింద రోడ్ల నిర్మాణం నిర్దేశిత కాలం తర్వాత మళ్లీ వేయడానికి అనుమతులు రావని తెలిపారు. అలాంటి సమయాల్లో సాంకేతికతను వినియోగించాలని కోరారు. రోడ్డు నిర్మించిన తర్వాత దాని జీవిత కాలాన్ని నిర్ణయించాలని సూచించారు. ఆ లోపు దాన్ని తొలగించినా, అక్కడ మళ్లీ రోడ్డు వేసినా అందుకు బాధ్యులు ఎవరో తేల్చాలని ఆదేశించారు. కోర్ అర్బన్ ఏరియాలో ప్రతి వీధి దీపం వెలుగుతుందో లేదో డ్యాష్ బోర్డులో కనిపించాలని అన్నారు. సమస్యలను గుర్తించిన వెంటనే పరిష్కరించాలన్నారు. కోర్ అర్బన్ ఏరియాలో ఫుడ్ సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలని నొక్కి చెప్పారు. నగరంలోని అన్ని హోటళ్లలోగల కిచెన్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని ఆదేశించారు. వాటిపై తరచూ తనిఖీలు చేపట్టడంతోపాటు పర్యవేక్షణ కొనసాగాలన్నారు. ఫుడ్ సేఫ్టీకి ఆయా హోటళ్లు తీసుకుంటున్న చర్యలను మదింపు చేసి వారికి రేటింగ్స్ ఇవ్వాలని సీఎం సూచించారు. కోర్ అర్బన్ ఏరియాలో ఫైర్ సేఫ్టీకి పెద్ద పీట వేయాలని సీఎం ఆదేశించారు. 50 అంతస్తులకుపైగా భవంతుల నిర్మాణాలు జరుగుతున్నాయని.. అంత ఎత్తులో అగ్ని ప్రమాదాలు జరిగితే, వాటిని అరికట్టేందుకు అవసరమైన అధునాతన సామగ్రి, సాంకేతికతను సమకూర్చుకోవాలని సూచించారు. నగరంలోని సర్కిళ్లలో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్‌ను ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టాలని కోరారు. అదే సమయంలో యూనిఫోల్స్‌ను ఏర్పాటు చేసి వాటిని మల్టీ యుటిలిటీ పోల్స్‌గా ఉపయోగించాలని అన్నారు. కోర్ అర్బన్ ఏరియా పరిధిలో ఆర్ అండ్ బీ, ఇతర విభాగాల పరిధిలోని రోడ్లన్నింటినీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ పరిధిలోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. వివిధ యాజమాన్యాల పరిధిలో రోడ్లు ఉండడంతో నెలకొన్న గందరగోళానికి తెరదించాలని పేర్కొన్నారు. పనుల్లో ఏకరూపత, వేగవంతానికి ఇది తోడ్పడుతుందని సీఎం అన్నారు. నగరంలో వివిధ ప్రదేశాల్లో రద్దీ తగ్గించేందుకు డిజైన్ చేసిన ఎలివేటెడ్ కారిడార్ల నమూనాలను ఈ సందర్భంగా అధికారులు ప్రదర్శించారు. వాటిని పరిశీలించిన సీఎం పలు సూచనలు చేశారు. చారిత్రక ప్రాధాన్యతగల కట్టడాలను పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని.. వాటిని పర్యాటక స్థలాలుగా మార్చాలని సీఎం సూచించారు. భారత్ ఫ్యూచర్ సిటీ పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. అక్కడ అవసరమైన అనుమతులు వెంటనే తీసుకోవాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల భవనాల పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్మాణాల్లో నాణ్యతకు పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నగరంలోని పెద్ద చెరువులు, కుంటల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. హైడ్రా పరిరక్షించిన చెరువుల చుట్టూ కట్టలు కట్టి వదిలి వేయకుండా వాటి రక్షణతో పాటు సుందరీకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. జల వనరులను పర్యాటక ప్రదేశాలుగా మార్చాలని సూచించారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ఎంఏయూడీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎంఆర్‌డీసీఎల్ ఎండీ ఇ.వి.నరసింహారెడ్డి, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనర్లు కర్ణన్, జి.సృజన, వినరు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఏపీలో పాలు,

# నీళ్లు కూడా ప్రాణాంకతమే

- చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వరుస మరణాలని జగన్ ఆరోపణ
- శ్రీకాకుళం, రాజమండ్రి ఘటనలతో డజనుకు పైగా మృతి చెందారని వెల్లడి
- గత 14 నెలల్లో 900 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ఆవేదన
- ప్రభుత్వం వెంటనే మేల్కొని చర్యలు చేపట్టాలని డిమాండ్

**అమరావతి – సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారోగ్య వ్యవస్థ పూర్తిగా కుప్పకూలి పోయిందని, చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తాగే నీరు, పాలు కూడా ప్రజల పాలిట ప్రాణాంతకంగా మారాయని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వరుసగా చోటుచేసుకుంటున్న డయేరియా, కల్తీ పాల మరణాలు ప్రభుత్వ వైఫల్యానికి నిలువుటద్దమని ఆయన విమర్శించారు. పరిపాలనపై పట్టుకోల్పోయిన పాలకులు, ప్రతిపక్షంపై బురద చల్లడం, కక్ష సాధింపులపైనే దృష్టి పెట్టారని, ప్రజల ప్రాణాలను గాలికొదిలేశారని జగన్ ఆరోపించారు. గత వారంలోనే శ్రీకాకుళంలో కలుషిత నీటి కారణంగా డయేరియా ప్రబలి ఐదుగురు మరణించగా, 200 మందికి పైగా ఆసుపత్రి పాలయ్యారని జగన్ గుర్తుచేశారు. అదే వారంలో రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఏడుగురు ప్రాణాలు కోల్పోగా, మరో ఎనిమిది మంది వెంటిలేటర్లపై ప్రాణాలతో పోరాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోషణ ఇవ్వాల్సిన పాలు, దాహం తీర్చాల్సిన నీళ్లు ప్రాణాలు తీస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన గత 14 నెలల్లో రాష్ట్రంలోని హాస్టళ్లు, విద్యాసంస్థల్లో సుమారు 25 ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగాయని, వీటి వల్ల 15 జిల్లాల్లో 900 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని జగన్ వివరించారు. కురుపాం గిరిజన బాలికల పాఠశాలలో తాజాగా 16 మంది విద్యార్థినులు డయేరియాతో అస్వస్థతకు గురయ్యారని, గతంలో ఇదే పాఠశాలలో ఇద్దరు విద్యార్థినులు మరణించినా ప్రభుత్వం పాఠాలు నేర్చుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో నెలకొన్న దారుణ పరిస్థితులను జాతీయ మీడియా సైతం ఎండగడుతోందని తెలిపారు. గడచిన 18 నెలల్లో చేబ్రోలు, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం వంటి అనేక ప్రాంతాల్లో డయేరియా ప్రబలి వందలాది మంది అస్వస్థతకు గురై, డజన్ల కొద్దీ మరణాలు సంభ వించాయని జగన్ ఆరోపించారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపానికి స్పష్టమైన నిదర్శనమన్నారు. ఆహార భద్రత, సురక్షిత నీటి సరఫరా వంటి కనీస బాధ్యతలను కూడా ప్రభుత్వం విస్మరించిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిద్ర మేల్కొని, రాజకీయ ప్రయోజనాలు పక్కనపెట్టి చిత్తశుద్ధితో పరిస్థితిని సమీక్షించాలని జగన్ డిమాండ్ చేశారు. లోపాలను గుర్తించి సరిదిద్దాలని, సురక్షిత నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చాలని, ఆహార భద్రత పర్యవేక్షణను కఠినంగా అమలు చేయాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వం నుంచి అద్భుతాలు కోరుకోవడం లేదని, మరిన్ని ప్రాణాలు పోకముందే మేల్కొని, తగిన చర్యలు చేపట్టాలని మాత్రమే ఆశిస్తున్నారని జగన్ పేర్కొన్నారు.

### ఈ ఏడాది చివరికి

# 10 లక్షల పైగా గృహ ప్రవేశాలు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్లలో లబ్ధిదారులు చేరేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జూన్ నాటికి మరో 2.26 లక్షలు, సెప్టెంబర్ నాటికి ఇంకో 2.10 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు పూర్తి చేస్తామని స్పష్టమైన ప్రణాళికను వివరించారు. 2029 నాటికి రాష్ట్రంలోని పేదలందరికీ పక్కా ఇళ్లు కట్టించడంతో పాటు, అర్హులైన వారికి ఉచితంగా ఇంటి స్థలాలు కూడా పంపిణీ చేస్తామని భరోసా ఇచ్చారు. పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల చొప్పున స్థలాన్ని కేటాయించ నున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2.20 లక్షల కుటుంబాలకు సొంత జాగా లేదని గుర్తించామన్నారు.

**అక్రమార్కులపై ఉక్కుపాదం**

గత ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణ రంగం, ఇసుక విధానాల్లో జరిగిన అవినీతిపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పేదల ఇళ్ల పేరుతో గత పాలకులు భారీగా అక్రమాలకు పాల్పడ్డారని, ఇసుక విధానాన్ని అస్తవ్యస్తం చేసి దోచుకున్నారని ఆరోపించారు. ఈ కుంభకోణాల్లో భాగస్వాములైన ప్రతి ఒక్కరిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, త్వరలోనే దీనికి సంబంధించిన కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అందరికీ ఇళ్లు ఇచ్చే బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిసా_యని తెలిపారు.

**వ్యవసాయానికి 'పంచ సూత్రాల' ఊతం**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం 'పంచ సూత్రాల' విధానాన్ని అమలు చేస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. అగ్రిటెక్, నీటి భద్రత, డిమాండ్ ఉన్న పంటల సాగు, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం ద్వారా రైతులను ఆదుకుంటామని చెప్పారు. వ్యవసాయంలో యాంత్రీకరణతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సేవలను కూడా రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు. రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయాన్ని అందిస్తున్నామని సీఎం గుర్తుచేశారు. ఇందులో రాష్ట్ర వాటాగా రూ.14,000, కేంద్రం వాటాగా రూ.6,000 కలుపుకుని పంపిణీ చేస్తున్నామన్నారు. ఇప్పటికే 47 లక్షల మంది రైతులకు రెండు విడతల్లో రూ.6,309 కోట్లు జమ చేశామని, గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1,670 కోట్లు కూడా తామే చెల్లించామని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని, ఇప్పటివరకు రూ.10,816 కోట్లు చెల్లించామని వివరించారు. ఉచిత విద్యుత్ కోసం 2025-26 బడ్జెట్‌లో రూ.13,722 కోట్లు కేటాయించామని, ఈ ఏడాది కొత్తగా 69 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశామని చెప్పారు.

### రెడ్ బుక్‌లో జగన్ పేరు ఉందో, లేదో

# త్వరలో తెలుస్తుంది

**అమరావతి – సూర్య వాస్తవం**

ముంబయిలో ఏబీపీ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో జరిగిన 'ఐడియాస్ ఆఫ్ ఇండియా – 2026' సదస్సులో ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పలు కీలక అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా, గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడిన వారి పేర్లతో తాను నిర్వహిస్తున్న 'రెడ్ బుక్'లో మాజీ ముఖ్యమంత్రి జగన్ పేరు ఉందో లేదో త్వరలోనే తెలుస్తుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో తమ పార్టీ కార్యకర్తలను, నాయకులను, సాధారణ ప్రజలను అక్రమ కేసులతో తీవ్రంగా వేధించా రని లోకేశ్ ఆరోపించారు. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులు, వారిని ప్రోత్సహించిన రాజకీయ నాయకులు, చిత్రహింసలకు గురిచేసిన వారి పేర్లను రెడ్ బుక్‌లో నమోదు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని, తప్పు చేసిన ప్రతి ఒక్కరూ శిక్ష అనుభవించాల్సిందేనని హెచ్చరించారు. అయితే, ఈ జాబితాలో జగన్ పేరు ఉందా లేదా అనే విషయంపై ఉత్కంఠ రేపుతూ, ఆ విషయం త్వరలోనే తేలుతుందని వ్యాఖ్యానించారు.

**75 ఏళ్ల యువకుడు చంద్రబాబు**

ఈ సందర్భంగా తన తండ్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరు గురించి లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ఒక 'టఫ్ టాస్క్‌మాస్టర్' అని, 10 కిలోలు ఎత్తగలిగితే 14 కిలోల లక్ష్యం నిర్దేశిస్తారని, అది సాధిస్తే 18 కిలోల బరువు మోయమంటారని, దీనికి అంతం ఉండదని అన్నారు. ఆయన ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయడమే తమ పని అని తెలిపారు.

## కానిస్టేబుల్ మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

**- ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**- జిల్లా ఎస్పీ ఆదేశాలతో అంత్యక్రియలకు రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేత**




**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** అనంతపురం మూడవ పట్టణ కానిస్టేబుల్ నసీరుద్దీన్ మృతదేహానికి శుక్రవారం నాడు ప్రభుత్వ లాంఛ నాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఇతను 2009 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా చేరారు. ప్రస్తుతం స్థానిక త్రీటౌన్ పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ గా పని చేస్తున్నాడు. ఇతనికి హఠాత్తుగా గుండె నొప్పి వచ్చింది. గమనించి ఆసుపత్రికి తరలించే లోపు చనిపోయాడు. స్థానిక రాజీవ్ కాలనీకి చెందిన నసీరుద్దీన్ మృతదేహానికి ఈరోజు ప్రభుత్వ లాంఛనాలతో స్థానిక హెచ్చెల్సీ కాలనీ సమీపంలోని శ్మశాన వాటికలో అంత్యక్రియలు ముగించారు. మృతుడికి భార్య సల్మా, కొడుకు, కూతురు ఉన్నారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, త్రీటౌన్ సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్, ఆర్ఐలు పవన్ కుమార్, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, గాండ్ల హరినాథ్, బ్యాచిమేట్స్, మృతుని బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## అంకురార్పణం పూజలో పాల్గొనుటకు ఆలయ ప్రధాన అర్చకులకు స్వాగతం

**- పలికిన ఎమ్మెల్యే కందికుంట దంపతులు**



**కదిరి - సూర్య వాస్తవం :** శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మో త్సవాల సందర్భంగా ఉత్సవాలు ప్రారంభమయ్యే ముందు ఆలయ ప్రధాన అర్చకులు ముందు వరుసలో ఉండి బ్రహ్మోత్సవాలను నడిపిస్తుంటారు. అందులో భాగంగా శుక్రవారం రాత్రి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆయన సతీమణి యశోదాదేవి ఖాద్రి ఆలయ ప్రధాన అర్చకుల స్వగృహాలకు వెళ్లి ఉత్సవాలకు ఆహ్వానించారు. అనంతరం ఆలయ ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏఐ ఆన్లైన్ టికెట్ల దర్శనం,ఈ హుండీ, కేసఖండన, ఆటో మేటిక్ టికెట్ వెండింగ్ మిషన్స్ సేవలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులతో పాటు టిడిపి నాయకులు పచ్చిపులుసు సురేష్ (సూరి) ఉన్నారు. అనంతరం స్వామి వారి గుడిలో ధాత సహాయ కారంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ ఏసీని కందికుంట వెంకటప్రసాద్ దంపతులు, పచ్చిపులుసు సురేష్ దంపతులు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. అనంతరం స్వామి వారి పూజ కార్యక్రమం లో పాల్గొని స్వామి వారికి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ దంపతుల చేతుల మీదుగా పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం అంకు రార్పణ పూజ కార్యక్రమం ప్రారంభించే ముందు ఎమ్మెల్యే దంపతులు స్వయంగా ఆలయ ప్రధాన అర్చకుల ఇంటికి వెళ్లి వారి ఆశీర్వాదం తీసుకుని ఆలయ ప్రధాన అర్చకులని గౌరవప్రదంగా ఆహ్వానించి స్వాగతం పలకడం జరిగింది. ఎన్నడు లేని విధంగా ఏ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇలా తమ ఇంటికి వచ్చి గౌరవప్రదంగా మమ్మల్ని ఆహ్వానించి మాతో పాటు శ్రీవారి సేవలో ఎవరు ఇలా పాల్గొనలేదని ప్రధాన అర్చకులు నృసింహ చార్యులు, పార్థసారథిచార్యులు, సంతోషం వ్యక్తం చేశారు.





# అద్దె.....కట్టేదే లే...!




**- మాపైనే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తావా**

**- అద్దె కలెక్టర్‌తో ఇప్పించుకో.... పో**

**- కిరాయి ఇళ్లలో కొనసాగుతున్న రైతు సేవ కేంద్రం**

**- 64 నెలలైనా పెండింగ్‌లోనే అద్దె బకాయిలు**

**- అద్దె అడిగితే.... ఇచ్చేదే..లే అంటున్న అధికారులు**



**పామిడి - సూర్య వాస్తవం :**

పామిడి పట్టణానికి చెందిన రైతు సేవ కేంద్రానికి అద్దె బకాయిలు 64 నెలలైనా కట్టకపోవడంతో రూ. లక్షల్లో పైగా పేరుకుపోగా... అద్దె చెల్లించమని అడిగితే ... మా పైనే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తావా... వెళ్లి కలెక్టర్ కు అడిగి ఇప్పించుకో పో... అని అధికారులు ఎటకారంగా సమాధానం చెబుతున్నారుని బాధితుడు వాపోతున్నాడు.అధికార యంత్రాంగం నిర్లక్ష్య ధోరణి దీనికి ప్రధాన కారణం...పామిడి రైతు సేవ కార్యాలయానికి అద్దె చెల్లింపు భారంగా మారింది. సకాలంలో అద్దె చెల్లించకపోవడంతో యజమాని అధికారులను నిలదీస్తున్నారు.అద్దె సకాలంలో చెల్లించకపోవడం వల్ల భవన యజమాని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు...

ప్రభుత్వ కార్యాలయం అంటే ప్రతిష్టాత్మకంగా ప్రజలకు కనిపిస్తోంది. అలాంటి కార్యాలయాలను ప్రజస్వామ్యంలో చులకన చేసే దుస్థితిని అధికారులు తీసుకొస్తున్నారు.కొన్ని యేండ్ల తరబడి కొన్ని కార్యాలయాలను అద్దె భవనాల్లో నడిపించి సకాలంలో చెల్లించకపోవడంతో యజమానులకు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. తాళాలు వేస్తే అధికారులు చేసిన పనికి ప్రభుత్వం నవ్వుల పాలు కాక తప్పదని స్థానికులు అంటున్నారు...... అసలు వివరాల్లోకి వెళితే....... పామిడి పట్టణంలోని నాయిబ్రాహ్మణ కాలనీలో ప్రభుత్వ రైతుసేవా కేంద్రం(అగ్రికల్చర్)కు స్వగృహాన్ని 64 నెలల క్రితం బాడుగకు ఇచ్చానని, ఇంతవరకు బాడుగలు అందలేదని,మంగళ కుటుంబానికి చెందిన శ్రీనివాసులు ఆవేదన వ్యక్తపరిచారు. నెలకు 5,000 ప్రకారం ఇప్పటికి 3,20,000 రావాల్సి ఉందని, ఆ డబ్బుల కోసం స్థానికవ్యవసాయశాఖ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నానని, స్థానిక అధికారి నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరిస్తూ కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్సన్ సెల్ లో ఫిర్యాదు చేశావు కదా కలెక్టర్ తోనే నీబాడుగ డబ్బులు ఇప్పించుకో..పో అని... వెటకా రంగా సమాధానం ఇస్తున్నాడని ఆవేదన చెందాడు. వయసు రీత్యా, ఆరోగ్య రీత్యా బాడుగ డబ్బుల కోసం తిరగలేకపోతు న్నాను. అప్పు చేసి స్వగృహం నిర్మించుకు న్నానని, అప్పుదారులకు వడ్డీలు కట్టలేకపో తున్నానని, అందులో 40 సంవత్సరాలుగా చేతివృత్తి చేసుకుంటున్న షాప్ యజమాని నన్ను కాళీ చేయించాడని, బ్రతుకు తెరువు లేక కుటుంబం వీధిన పడ్డామని,స్వగృహాన్ని రైతు సేవా కేంద్రానికి బాలుగకు ఇచ్చి వేలాది రూపాయల బాడుగ ఇంటిలో కాపురం ఉంటున్నానని,నాఇంటి బాడుగలు మంజూరు చేయకుంటే నా పిల్లల చదువులు ఆగిపోతాయని కన్నీటిపర్వం చెందాడు. గ్రీన్ సెల్ ఫిర్యాదు మేరకు 15 రోజులు పరిష్కార గడువు ఇచ్చారని, అప్పటికి న్యాయం జరగకుంటే కుటుంబ సభ్యులతో సహా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేస్తామని ఆవేదన వ్యక్తపరిచారు.

## 2026 - 27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు కరపత్రాలు విడుదల

**- ప్రిన్సిపాల్ నాగాంజనేయులు**



**వేంపల్లె - సూర్య వాస్తవం :** 2026 -- 27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకై కరపత్రాలను సిఐ నరసింహులు, ప్రిన్సిపల్ నాగాంజనేయులు, పిజిటి స్టాఫ్ తో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరసింహులు మాట్లాడుతూ బాలికల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హై స్కూల్ ప్లస్లలో ఇంటర్ విద్యను అభ్యసించాలని, అలాగే ఎలాంటి ఖర్చులు లేకుండా ప్రభుత్వం బాలికల విద్య కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని ముఖ్యంగా ఉచిత భోజనం, ఉచితంగా టెస్ట్ బుక్కులు, ఉచిత యూనిఫామ్, ఎంసెట్ కోచింగ్ పేరుతో ఉచిత మెటీరియల్, ప్రతి ఏడాది తల్లికి వందనం పేరుతో 15 వేల రూపాయలు అందజేస్తూందని వారు తెలిపారు.. అలాగే కళాశాల ప్రిన్సిపల్ నాగాంజనేయులు మాట్లాడుతూ ఇంటర్లో ప్రతి ఏడాది ఉత్తీర్ణత శాతం పెరుగుతూ వస్తోందని, బాలికలు కూడా కళాశాలకు సక్రమంగా వస్తున్నారని, గత సంవత్సరం 86% రిజల్ట్ సాధించామని, కావున ప్రభుత్వం అందించే అన్ని రకాల ఉచిత సదుపాయాలు విద్యార్థినిలు వినియోగించుకోవాలని వారు తెలిపారు.ఈ ఏడాది ఆరు అదనపు తరగతి గదులు, ల్యాబ్ గదులు కూడా మంజూరయ్యాయి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ పిజిటిలు చెరుకూరు శ్రీనివాస్,ఆవుల వెంకట్, సురేష్ కుమార్ రెడ్డి, రమేష్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు..

## రామలింగ చౌడేశ్వరికి విశేషపూజ కైంకర్యాలు

**- ప్రత్యేక అలంకారంలో అమ్మవారు**

**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం, కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం అమ్మవారు విశేష పూల అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.ప్రత్యేకించి ఆలయున ఉదయం 10.30 నిమిషములకు రాహుకాల దీపాలు వెలిగించి రాహుకాల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.. ఈ సందర్భంగా ఆలయ నిర్వా హకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ ప్రతి శుక్ర,పౌర్ణమి, అమావాస్య రోజున అమ్మవారికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి చీర వడిబయ్యము, బోనాలు సమర్పించి తమ మొక్కలు చెల్లించుకోవడం జరుగు తుందన్నారు. ( ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి.అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. .ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ,భక్తదులందరూ పాల్గొన్నారు




## అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం-2005 నోటీసు బోర్డు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి

**- (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ జిల్లా ఉపాధ్యక్షులు బండిమేకల ఆదినారాయణ**

**గుత్తి - సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా గుత్తి మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం, సక్రమంగా అమలు కావడం లేదని ఆర్టీఐ ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ అనం తపురం జిల్లా ఉపాధ్యక్షులు బండిమేకల ఆదినారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కా ర్యాలయంలో ఆర్టీఐ నోటీస్ బోర్డు తప్పనిసరిగా ఉండాలి. పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (పి.ఐ.ఓ) ఎవరు, అప్పీల్ అధికారుడు ఎవరు,దరఖా స్తు ఎలా ఇవ్వాలి అనే వివరా లు స్పష్టంగా ప్రదర్శించాలి.కా నీ అనేక కార్యాలయాల్లో ఈ బోర్డులు కనిపించడం లేదు.ప్ర జలు ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఇది పారదర్శక పాలనకు వి రుద్ధం అని ప్రశ్నించారు.స మాచార హక్కు చట్టం,200 5 లోని సెక్షన్ 4(1)(బి) ప్రకా రం సమాచారాన్ని స్వచ్ఛం దంగా ప్రజలకు అందుబాటు లో ఉంచాలి.కార్యాలయ ని ర్మాణం,అధికారుల విధులు, బడ్జెట్ వివరాలు,లబ్ధిదారుల జాబితాలు వంటి సమాచారం బహిరంగంగా ఉండాలి.అయి నప్పటికీ కొన్ని కార్యాలయా ల్లో ఈ నిబంధనలు పాటించక పోవడం చట్ట విరుద్ధమని తెలి పారు.అదేవిధంగా సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజులలోపు స మాచారం ఇవ్వాల్సిన బాధ్య త ఉన్నప్పటికీ,కాలయాపన చేయడం,అసంబద్ధ సమాధా నాలు ఇవ్వడం,తప్పుడు స మాచారం అందించడం జరు గుతోందని ఆవేదన వ్యక్తం చే శారు.చట్టాన్ని అమలు చేయా ల్సిన ప్రభుత్వ ఉద్యోగులే చ ట్టాన్ని నిర్లక్ష్యం చేస్తే సామాన్య పౌరుడు న్యాయం కోసం ఎక్క డికి వెళ్లాలి అని ప్రశ్నించారు. వారు ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లుతూ కింది డిమాండ్లు చేశా రు.జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కా ర్యాలయంలో ఆర్టీఐ నోటీస్ బోర్డు ఏర్పాటుచేయాలి. పి. ఐ.ఓ మరియు అప్పీల్ అధి కారుల పూర్తి వివరాలు స్ప ష్టంగా ప్రదర్శించాలి.సెక్షన్ 4(1)(బి) ప్రకారం స్వచ్ఛందం గా వెల్లడించాల్సిన సమాచా రాన్ని ప్రజలకు అందుబాటు లో ఉంచాలి.చట్టాన్ని ఉల్లం ఘించే అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలి.ప్రభు త్వ ఉద్యోగులకు ఆర్టీఐ చట్టం పై ప్రత్యేక అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలి.సమా చార హక్కు చట్టం ప్రజల హ క్కు దాన్ని గౌరవించడం అధి కారుల కర్తవ్యం.పారదర్శకత లేకపోతే ప్రజా ఉద్యమం చేప ట్టాల్సి వస్తుంది అని స్పష్టం చేశారు.

## మహిళల భద్రతపై అవగాహన

**- సీఐ నరసింహులు**







**వేంపల్లె - సూర్య వాస్తవం** : మండలంలోని మహిళల భద్రత పై గర్ల్స్ హై స్కూల్ లో అవగాహన కల్పించే కార్య క్రమాన్ని నిర్వహించినట్లు సీఐ. నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు డయల్ 112 సేవలు, శక్తి యాప్ వినియోగం, బాల్య వివాహాల నివారణ, వరకట్న వేధింపులు మరియు కుటుంబ హింసపై చట్టపరమైన చర్యల గురించి వివరించారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేదా వేధింపులు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే డయల్ 112కు సమాచారం ఇవ్వాలని, పోలీస్ శాఖ తక్షణమే స్పందిస్తుందని సీఐ. తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా ఫిర్యాదు చేయడం ద్వారా వేగంగా సహాయం పొందవచ్చని సూచించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. వరకట్న వేధింపులు, కుటుంబ హింస వంటి సమస్యలను మహిళలు సహించకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో చట్టాలపై అవగాహన పెరిగి, తమ భద్రతపై మరింత జాగ్రత్త వహించే అవకాశం ఉంటుందని సిఐ నరసింహులు పేర్కొన్నారు. మహిళల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం

**- స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో తల్లితండ్రుల జ్ఞాపకార్థం**





**డోన్ - సూర్య వాస్తవం** : డోన్ కొండపేటకు చెందిన స్వర్గీయ వడ్డే అంపమ్మ, వడ్డే అప్పయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీనివాసులు, గోవింద్, హనుమంతు వారి కుటుంబ సభ్యులు స్ఫూర్తి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో మహోన్నత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయించి ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన వందలాది మంది పల్లె ప్రజల ఆకలి తీర్చారు. స్వర్గస్థులైన తమ తల్లితండ్రుల పేరున అన్నదానం చేయించి ఎంతోమంది ఆకలి తీర్చిన అంపమ్మ అంపయ్య కుమారులకు, వారి కుటుంబ సభ్యులకు స్ఫూర్తి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు వడ్డే అప్పయ్య కుమారులతో పాటు వారి మనవడు మంజునాథ్ గారు, స్ఫూర్తి సభ్యులు భాస్కర్, మోహన రెడ్డి, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## శనగ కొనుగోలు కేంద్రం పరిశీలన

**- మండల వ్యవసాయ అధికారి రమేష్**



**లింగాల - సూర్య వాస్తవం** : లింగాల మండల పరిధిలోని శనగలు కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి రమేష్ పరిశీలించారు. ప్రభుత్వం కనీస మద్దతు ధర రూ. 5875 క్వింటాలుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలియజేశారు. మండలంలో ప్రస్తుత రబీ సీజన్లో సుమారుగా 3400 ఎకరాలు శనగ పంట సాగు చేశారని, రైతులు తాము సాగు చేసిన పంటను ఈ క్రాప్ బుకింగ్ తప్పకుండా సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో ఈ కేవైసీ చేయించుకుని, ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణంలో అయినటువంటి తేమ శాతం - 14, ఇతర వ్యర్థ పదార్థాలు--1 శాతం, దెబ్బతిన్న గింజలు- 3 శాతం, పాక్షికంగా దెబ్బతిన్న గింజలు-4శాతం, రంగు మారిన విరిగిన గింజలు - 2శాతం, పూర్తిగా తయారుకాని గింజలు 6శాతం, పురుగుపట్టిన గింజలు - 4శాతం సరిచూసుకొని తమ గోనసంచుల్లో మరియు తమ సొంత ట్రాన్స్పోర్ట్ తో డీ.సీ.ఎం.స్ లింగాల పరిధిలోని చిన్న కూడాల టీ.టి.డి కళ్యాణ మండపం పక్కన గల గోడౌన్ కేంద్రానికి తీసుకొని వచ్చిన ఎడల మార్కెట్ అధికారులు నాణ్యత ప్రమాణాలు చేసుకుని రైతు వద్ద నుండి కొనుగోలు చేస్తారు. రైతులు పైన చెప్పిన అంశాలు పాటించి తమ యొక్క ఆధార్ లింకు చేసిన బ్యాంక్ ఖాతాని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకు రావాల్సిందిగా తెలియజేశారు. కావున రైతులు దళారుల వద్ద మోసపోకుండా ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఇన్చార్జ్ సారెడ్డి గంగాధర్ రెడ్డి, మండల రైతులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి వ్యాఖ్యలు హాస్యాస్పదం, అవాస్తవం

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లె - సూర్య వాస్తవం:** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులన్నీ తమ హయాంలోనే అంటే టిడిపి,ఎన్ డి ఏ హయంలోనే నిర్మించబడ్డాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సాక్షిగా చెప్పడం హాస్యాస్పదం, అవాస్తవమని రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు.

బొంకరా బొంకరా పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయంత అన్నట్లు ఉన్నాయి ముఖ్యమంత్రి వ్యాఖ్యలని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా పిలువబడేటందుకు ప్రధాన కారణం శ్రీశైలం రిజర్వాయర్, నాగార్జున సాగర్ ప్రాజెక్ట్,ప్రకాశం బ్యారేజ్, ధవలేశ్వరం బ్యారేజ్‌పై ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ హయాంలోనే నిర్మించబడ్డాయి. ప్రకాశం బ్యారేజ్ ని పనులు 1954లో మొదలుపెట్టి 1957 కల్లా పూర్తి చేసి జాతికి అంకితం చేయడం జరిగింది . అప్పటికి తెలుగుదేశం పార్టీ పుట్టలేదు. ధవలేశ్వరం బ్యారేజ్ 1970లో పూర్తి చేసి జాతికి అంకితం చేయడం జరిగింది. అప్పటికి తెలుగుదేశం పార్టీ పుట్టలేదు నాగార్జునసాగర్ ప్రాజెక్టు పనులు 1955 లో మొదలుపెట్టి 1967లో పూర్తిచేసి జాతికి అంకితం చేయడం జరిగింది . అప్పటికి తెలుగుదేశం పార్టీ పుట్టలేదు. శ్రీశైలం ప్రాజెక్టు పనులు 1960లో ప్రారంభించి 1981 లో పూర్తి చేసి జాతికి అంకితం చేయడం జరిగింది . అప్పటికే తెలుగుదేశం పార్టీ పుట్టలేదు. వాస్తవాలు ఇలా ఉండగా పై ప్రాజెక్టులు కూడా తామే నిర్మించామని చంద్రబాబు చెప్పడం విడ్డూరం. రాయలసీమకు సంబంధించి ప్రధానమైన ప్రాజెక్టులు తెలుగు గంగ,గా లేరు నగిరి, హంద్రీనీవా. ఈ మూడు ప్రాజెక్టులు ఎన్టీఆర్ మానస పుత్రికలు అయినప్పటికీ ఈ ప్రాజెక్టుల మీద సింహభాగం ఖర్చుపెట్టి సింహభాగం పనులు పూర్తి చేసింది కాంగ్రెస్ పాలనలోనే. తెలుగు గంగ ప్రాజెక్టుకు సంబంధించి ప్రధానమైన రిజర్వాయర్లు వెలుగోడు, బ్రహ్మ సాగర్ ఇవి రెండూ కూడా కాంగ్రెస్ పాలనలోనే పూర్తి చేయడం జరిగింది 2008లోనే బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ ను కృష్ణాజిల్లాలతో నింపడం జరిగింది. గాలేరు నగరికి సంబంధించి ప్రధానమైన రిజర్వాయర్లు గోరకల్లు, అవుకు, గండికోట. ఇవన్నీ కూడా కాంగ్రెస్ హయాంలోనే పూర్తి చేయడం జరిగింది. 2012లోనే గండికోట రిజర్వాయర్లో నీటిని నిల్వ చేయడం జరిగింది. హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి 2013లోనే కాంగ్రెస్ హయాం లోనే అనంతపురం జిల్లాలోని జీడిపల్లి రిజర్వాయర్‌ను కృష్ణాజిల్లాలతో నింపడం జరిగింది. పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టులో 34 శాతం పనులు కాంగ్రెస్ పాలనలో చేయడం జరిగింది. టిడిపి,వైకాపా, కూటమిపాలనలో కేవలం 26. 40% పనులు పూర్తి చేయడం జరిగింది. పులిచింతల ప్రాజెక్టులో 90 శాతం పనులు కాంగ్రెస్ హయాంలో చేయడం జరిగింది. వెలిగొండ ప్రాజెక్టులో ప్రధానమైనవి సొరంగాలు.రెండు సొరంగాల మొత్తం పొడవు 37. 5 8 7 కిలోమీటర్లు. ఇందులో 20.33 కిలోమీటర్లు కాంగ్రెస్ పాలనలో, 6. 6 8 6 కిలోమీటర్లు టిడిపి పాలనలో, 10. 568 కిలోమీటర్లు వైకాపా పాలనలో పూర్తి చేయడం జరిగింది. కాంగ్రెస్ హయాంలో అన్నమయ్య ప్రాజెక్టును పూర్తిచేస్తే 2021 లో వైకాపాలనలో అది కొట్టుకుపోగా అటు వైకాపా ప్రభుత్వం గానీ ఇటు కూటమి ప్రభుత్వం గానీ ఈ ప్రాజెక్టు గురించి ఆలోచించలేదు. వాస్తవాలు ఇలా ఉండగా ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్దాలు చెప్పడం దురదృష్టం. ఇకనైనా అబద్దాలు చెప్పడం మానుకొని సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్దిష్ట కాల వ్యవధిలో ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని తులసి రెడ్డి సూచించారు.

## మాకు న్యాయం జరిగేనా.. మా బంగారు సొత్తు దక్కేనా

- బాధితుల బాధల కన్నా.. అక్రమ ఆదాయ మార్గాలే మిన్న
- మొన్న ఆరోగ్యశాఖ, నిన్న రెవెన్యూ శాఖ, నేడు పోలీస్ శాఖ
- అధికారుల చేతివాటంతో ఉన్నతాధికారుల అయోమయం



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం** : మాకు న్యాయం జరిగే న మేం పోగొట్టుకున్న బంగారు సొత్తు మాకు దక్కేనా, బాధితులకు అండగా నిలిచి వారి సమస్యలు తీర్చే చర్యల కన్నా అక్రమ ఆదాయాలే మిన్నగా అధికారులు పనిచేస్తున్నారని, వైద్యశాఖ, రెవెన్యూ శాఖ అదే విధంగా పోలీస్ శాఖ లో కూడా లంచగొండి సిబ్బంది తయారు కావడం పట్ల ఉన్నతాధికారులు అయోమయంలో పడగా బాధిత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళితే బాధితులకు అండగా నిలిచి పోలీస్ స్టేషన్కు వచ్చేవారి నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార భావంతో పనిచేయాల్సిన పోలీసులు లంచాల మత్తులో బాధ్యతలను మరచి ముక్కు పిండి మరి లంచాలు వసూలు చేస్తునడం పట్ల బాధిత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైయస్సార్ జిల్లాలో అవినీతి పోలీసులను అవినీతి నిరోధక శాఖ పక్కా ప్రణాళిక ప్రకారం అదుపులోకి తీసుకోగా, సింహాద్రిపురం గ్రామ పరిధిలో బాధితురాలు రంగనాయకమ్మ మెడలో గొలుసు దొంగతనం కేసులో కేసును చేదించడం చేతకాక మరొకరిని కేసులో ఇరికించేందుకు భయపెట్టి లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఫిర్యాదు మేరకు పులివెందుల రూరల్ సర్కిల్ పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ వెంకటరమణ మరియు సింహాద్రిన సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ బాధితుల నుంచి లక్షన్నర లంచం తీసుకుంటుండగా కడప ఏసీబీ డీఎస్పీ సీతారామరావు బృందం అవినీతి అధికారులను అదుపులోనికి తీసుకుని విచారణ కొనసాగించారు దీనంతటికీ కారణం ఇటీవల కాలంలో పులివెందుల మరియు సింహాద్రిపురం మండలాల్లో వరుస గొలుసు దొంగతనాలు చోటుచేసుకున్న క్రమంలో వివిధ పద్ధతులలో కేసుల ఇన్వెస్టిగేషన్లో భాగంగా నిందితులను పట్టుకునే అవకాశం ఉన్నప్పటికీ మధ్యవర్తులను తప్పించేందుకు అధిక మొత్తంలో లంచాలు ఆశించి అవినీతి అధికారులకు చిక్కడం పట్ల అన్ని వర్గాల ప్రజలు ఆవేశం వ్యక్తం చేస్తున్నారు.



## న్యాయం గెలిచింది.. కేంద్ర బీజేపీ నాయకత్వం ఓడింది

**- ఆమ్ ఆద్మీ పార్టీ కడప జిల్లా కో-ఆర్డినేటర్ రహమతుల్లా**

**వేంపల్లె - సూర్య వాస్తవం:** దేశవ్యాప్తంగా మద్యం స్కామ్ కేసులో ఆమ్ఆద్మీపార్టీ జాతీయ అధ్యక్షులు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పైన సిబిఐ సిఐడి ఈడిలు తప్పుడు కేసులు బనాయించి ఆయన వ్యక్తిత్వాన్ని పార్టీ పేరును ఢిల్లీ ప్రజలకు చేస్తున్న విద్యా వైద్యం వంటి సేవలను జీర్ణించుకోలేని కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం చేయని తప్పుకు పదేపదే చేశారంటూ ప్రజల్లో ఆయన పట్ల విషపూరిత ప్రచారం చేయడం కేసులతో వేధించడం వంటి చర్యలపై నేడు ఢిల్లీ రౌస్ అవిన్యూ కోర్ట్ ఎటువంటి తప్పు చేయలేదు వాటికి సంబంధించిన ఎటువంటి ఆధారాలు లేవని ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఈ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌కు ఎక్స్ విద్యా శాఖ మంత్రి మినిస్టర్షోడియకు క్లీన్ షిట్ ఇచ్చింది. ఈసందర్భంగా కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం వేంపల్లి నాలుగు రోడ్ల కూడాలిలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా జిల్లా ఉపాధ్యక్షుడు దాదాపిర్ మండల సభ్యులు పీరు భాష జెండాలు ఊపి కోర్టు తీర్పుపట్ల హర్షనీయాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రహంతుల్లా మాట్లాడుతూ అరవింద్ కేజ్రువాల్ కు నికాసైన నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనమే నేడు రౌస్ అవిన్యూ కోర్ట్ ఇచ్చిన తీర్పుఈతీర్పు కేంద్ర పెద్దలకు ఒక చంపేటని దేశ ప్రజల్లో కేజీవాల్ పై చెడుగా చూపించారు మీలో కాస్తో కూసో మంచి మర్యాద అనేది ఉంటే వెంటనే కేంద్ర పెద్దలతో సహా ఏసీబీ సిబిఐ ఈడి సంస్థలు ముక్కుమూడిగా అరవింద్ కేజ్రీవాల్ కి క్షమాపణ చెప్పాలని రహమతుల్లా డిమాండ్ చేశారు .లేనియెడల దేశ ప్రజలు మీకు చర్మగితం పాడుతారంటూ హెచ్చరించారు.

## జనసేన పార్టీ ఉద్యమ సభ్యత్వంలో పాల్గొన్న పార్టీ జిల్లా కార్యదర్శులు





**శింగనమల - సూర్య వాస్తవం:** మండల పరిధిలోని జనసేన పార్టీ ఆశయ సాధనలో భాగం గా ప్రతి కార్యకర్తకు అండగా ఉండాలని జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా సింగనమల మండలం కల్లుమడి, ఆకులేడు గ్రామంలో జనసేన పార్టీ సాధకులు మధు, శివభరత్ లతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శులు మాట్లాడుతూ ప్రతి ఒక్క జన సైనికులు వీరమహిళలు సామాన్యప్రజలు ఉద్యమ సభ్యత్వ నమోదు చేసుకొని క్రియాశీలక మెంబర్ నుండి నాయకులుగా ఎదిగి అలాగే ప్రతి కుటుంబానికి భరోసాగా ఉండేలా సభ్యత్వం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని గ్రామ గ్రామాన పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరచడంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాలుపంచుకోవాలని వారు పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ చేస్తున్న అభివృద్ధిని చూసి గ్రామీణ యువత మహిళలు సభ్యత్వ నమోదు చేసుకోవ డానికి స్వచ్ఛందంగా తరలిరావడం జనసేన పార్టీ నీతి నిజాయితీని తెలియజేస్తున్నాయని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్నవారు సింగనమల మండల ఉపాధ్యక్షుడు బెందల సాయి శంకర్ జన సైనికులు మహేశ్,నాగరాజు వీర మహిళలు లలితమ్మ ధనలక్ష్మి గ్రామ యువకులు మల్లికార్జున సురేష్ కేశవయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విధానపరమైన అంశాలన్నింటికీ

# జనగణన గణాంకాలే పునాది

**- జనగణనపై ఇచ్చే శిక్షణ కార్యక్రమాలను అత్యంత శ్రద్ధతో విని అమలు చేయాలి**
**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** ప్రభుత్వ విధానపరమైన అంశాలన్నింటికీ జనగణన గణాంకాలు బలమైన పునాది వంటివని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మదనపల్లి పట్టణం పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా ఛార్జ్ స్థాయి అధికారులకు జనగణన దశ-I గృహ జాబితా, గృహ గణనపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన గణాంకాలు బలమైన పునాది వంటివని ఖచ్చితమైన, సమగ్రమైన మరియు పారదర్శక సమాచార సేకరణ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు స్పష్టమైన దిశానిర్దేశం లభిస్తుందని తెలిపారు. జనగణన ప్రక్రియలో ప్రతి అధికారి అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని, ఇంటింటి సమాచారాన్ని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నమోదు చేయాలని ఆదేశించారు. సేకరించిన గణాంకాల ఆధారంగానే విద్య, వైద్యం, ఉపాధి, గృహనిర్మాణం మరియు మౌలిక వసతుల ప్రణాళికలు రూపుదిద్దుకుంటాయని, ఆర్థిక సంఘాల నివేదికలు రాష్ట్రాలకు ఇచ్చే నిధులు వాటి అంశాలు కూడా జనగణ గణాంకాలపై ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు. జన గణన గణాంకాల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), ఎమ్మెల్యే మరియు లోక్‌సభ స్థానాల నిర్ణయం జరుగుతుందని, సంక్షేమ పథకాల రూపకల్పన, వ్యవసాయ భూముల విస్తీర్ణం, పారిశ్రామిక ఆస్తుల పన్నుల పరిమితులు, నీటి వనరుల లభ్యత, పారిశుద్ధ్య సమస్యలు వంటి అంశాలపై ప్రభుత్వ విధానాల రూపకల్పనలో జన గణన కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కాబట్టి ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా పని చేయాలని సూచించారు. భారతదేశంలో 1872 నుండి సంవత్సరాలుగా ప్రతి 10 ఏళ్లకు ఒకసారి జనగణన నిర్వహించడం జరుగుతుందని, 2021లో నిర్వహించాల్సిన సెన్సస్ కోవిడ్-19 మహమ్మారి కారణంగా వాయిదా పడగా, ప్రస్తుతం మళ్లీ సెన్సస్‌కు సంబంధించిన అన్ని కార్యాచరణలు ప్రారంభించబడ్డాయన్నారు. భారత ప్రభుత్వ హోమ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం దేశవ్యా ప్తంగా అమలు చేయబడుతోందన్నారు. ప్రారంభ దశలో ఒక నెలపాటు హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ చేపట్టడం జరుగుతుందని, ఈ ప్రక్రియలో ప్రతి 700 నుండి 800 జనాభాకు ఒక హౌస్ లిస్టింగ్ బ్లాక్‌గా విభజించి వివరాలు సేకరించడం జరుగుతుందని, ప్రతి హాబిటేషన్‌ను ఒక యూనిట్‌గా పరిగణించి సమగ్రంగా గృహాల లెక్కలు నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈసారి జనగణనలో ప్రత్యేకంగా "సెల్ఫ్ ఇన్యూమరేషన్" విధానాన్ని ప్రవేశపెట్టడం ఒక ముఖ్యమైన అంశమని, ప్రజలు స్వయంగా మొబైల్ యాప్ లేదా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన్ రావు, రాయచోటి మరియు పీలేరు ఆర్డీవో శ్రీనివాస్, ఏడి సర్వేయర్ భరత్ కుమార్, డిపిఓ రాధమ్మ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ శాఖ అధికారి లక్ష్మీపతి, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మసీదులు, మదరసాల అభివృదికి కృషి

**- ఉరవకొండ మసీద్‌కు జానీమాజ్ అందజేసిన డాన్ సాదిక్**
**- రంజాన్ మాసంలో దానధర్మాలు చేయడం వల్ల పుణ్యఫలం: డాన్ సాదిక్**





**అనంతపురం - సూర్య వాస్తవం :** మసీదులు, మదరసాల అభివృద్ధికి పేద ప్రాంతాలలో మసీదుల అవసరాల కోసం సహకారం అందించాలని అడిగిన వెంటనే ముందుకు వచ్చే వ్యక్తి అనంతపురం కు చెందిన డాన్ సాదిక్.పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ప్రత్యేక పార్థనలు చేసుకునేందుకు వీలుగా అనంతపురం పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు డాన్ సాదిక్ ఉరవకొండ పట్టణంలో ఉన్న ఖాసీం ఖురేషి రహంతు ల్లాలై మసీద్‌కు రూ. 32.000 విలువగల జానీమాజ్ అందజేశారు.ఈ సందర్భంగా డాన్ సాదిక్ మాట్లా డుతూ.....రంజాన్ సమయంలో దానధర్మాలు చేయడం వల్ల పుణ్యఫలం పెరుగుతుందని తెలిజేశారు. ఈ రంజాన్ మాసంలో మసీదులకు వితరణ (సదఖా) చేయడం పుణ్యకార్యమని అయన తెలిపారు. ఈ మాసంలో కుల మతాల అతితంగా నిరుపేదలకు సహాయంతో పాటు సామాజిక ఐక్యతను చాటాలన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలి



**వేముల - సూర్య వాస్తవం:** వైఎస్ఆర్ కడప జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లను నిర్వహించకుండా జిల్లా అధికార యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారులను కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ..విద్యా సంవత్సరం పూర్తి కాకముందే ముందస్తుగానే ప్రైవేట్, కార్పొరేట్, విద్యాసంస్థలు, అడ్మిషన్లను నిర్వహించేందుకు సన్న హాలు మొదలు పెడుతున్నట్లు సమాచారం అందుతోందని జిల్లా విద్యాశాఖ అధికారులు దీని పై స్పందించి ముందస్తు అడ్మిషన్లను నిర్వహించకుండా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# విద్య లేని పిల్లలకు జీవితం భారం

**- హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రమణమ్మ**
**- యుక్త వయస్సు - గర్భధారణపై అవగాహన సదస్సు**





**పులివెందుల రూరల్ - సూర్య వాస్తవం :** బాల్య వివాహాలు, యుక్త వయస్సు లేదా త్వరగా గర్భ ధారణపై నల్లపురెడ్డి పల్లె పిహెచ్సి ఎర్రబల్లి గ్రామంలో అవగాహన సదస్సు జరిగినది. ఈ ఈ సందర్భంగా, హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రమణమ్మ ఆధ్వర్యం లో గ్రామంలోని ప్రజలకి బాల్య వివాహం గురించి మాట్లాడుతూ ఒక బాలిక లేదా బాలుడు చదువు ఆపి త్వరగా పెళ్లి చేసు కోవడం వలన తల్లిదండ్రుల యొక్క భారాన్ని తగ్గించవచ్చు కానీ విద్య లేని పిల్లలకి జీవితము భారంగా ఉంటుందని, చేతిలో నైపుణ్యం లేనందువలన బాలిక/ బాలుడు ఆరోగ్య అభివృద్ధిపై దీర్ఘకాలిక తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని తెలిపారు.ఈ బాల్య వివాహం అనేది అమ్మాయి 19 సంవత్సరాల లోపు అబ్బాయి 21 సంవత్సరాలలోపు వారికి పెద్దవాళ్లు మరొకరితో వివాహం జరిపితే అది అనధికార వివాహం అవుతుంది . ఈ వివాహాన్ని చట్టం ఆమోదించదు, చట్టవిరుద్ధం యుక్త వయసులో అమ్మాయి 19 సంవత్సరాల లోపు గర్భము దాల్చడం వలన ఆమె జీవితం ప్రమాదంలో పడుతుంది, 21 సంవత్సరముల వరకు ఆడవారి శరీరం గర్భం దాల్చడానికి సిద్ధముగా ఉండదు, యుక్త వయసులో వివాహం చేసుకోవడం వలన వెంటనే గర్భము దాల్చి, నిరాశ,ఆందోళన లేదా ఆత్మహత్య ఆలోచనల వంటి మానసిక ఆరోగ్య సమస్యలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు లేదా రక్తహీనత, మాతృ మరణాలు సంభవిస్తాయి అలాగే పుట్టిన బిడ్డలు తక్కువ బరువుతో పుట్టడం నెలలు నిండక పుట్టడం పిల్లలకి పుట్టుకతో వచ్చే లోపాలు, పోషకాహార లోపం, శిశుమరణాలు లాంటి తీవ్రమైన సమస్యలు వస్తాయి. అందువలన యుక్త వయసులో 21 సంవత్సరాలకు ముందే పెళ్లి చేసుకోకూడదు ఒకవేళ వివాహం జరిగితే అబ్బాయి కండోమ్ వాడాలి లేదా అమ్మాయి నోటిలో వేసుకునే మందులు లేదా అత్యవసర గర్భ నిరోధక మాత్రలు ఆరోగ్య కార్యకర్త ద్వారా తీసుకొని సురక్షితమైన లైంగిక చర్యలో పాల్గొనడం వలన గర్భధారణను ఆపవచ్చు. ఒకవేళ 19 సంవత్సరాల లోపే గర్భము ధరిస్తే అమ్మాయి వారి తల్లిదండ్రులకు లేదా నమ్మకం కలిగిన టీచర్ కి తెలియజేయడం వలన కొన్ని షరతుల ప్రకారం చట్ట ప్రకారం అబార్షన్ చేసే అవకాశం ఉందని తెలిపారు. ఆశా కార్యకర్తలకి ఆరోగ్య కార్యకర్తలకు కిల్కారీ కాల్స్ ఉపయోగాల గురించి తెలియజేశారు. ఈ సమావేశంలో నల్లపురెడ్డి పల్లె ఆరోగ్య సిబ్బంది, ఆశాస్ అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్ కృష్ణవేణి పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన యువ నాయకుడు సిబి మంజునాథ్ రెడ్డి



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి మండలం వైస్ సర్పంచ్ తిరుపతి రంగస్వామి, పెద్దక్క ఆహ్వానం మేరకు గుత్తి మండలం ధర్మపురం గ్రామంలో రవి సంధ్యారాణి వివాహ వేడుకకు హాజరై నూతన వధువు వరువులను ఆశీ ర్వదించిన గుంతకల్లు నియోజకవర్గం వైయస్సార్సీపి యువ నేత సీబీ మంజునాథ్ రెడ్డి గుత్తి టౌన్ మండల మాజీ క న్వీనర్లు గోవర్ధన్ రెడ్డి హుసేన్ పీరా మాజీ జడ్పీటీసీ ప్రవీణ్ కుమార్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ వరదరాజులు మసీ నేని రాజేంద్ర ప్రసాద్ రామాం జినేయులు మురళి రంగస్వామి మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీ కాంత్ శేఖర్ ఆది రంగనాయ కులు పెద్దన్న సురేంద్ర పాల్గొన్నారు.



## ఘనంగా జనసేన సభ్యత్వ నమోదు ప్రారంభం

**- సమన్వయకర్త డా. హరీష్**

**వేంపల్లె - సూర్య వాస్తవం:** స్థానిక వేంపల్లెలో నాలుగు రోడ్ల కూడాలిలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలయింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా జనసేన అనంతపురం జిల్లా అధ్యక్షులు మరియు అహుడా ఛైర్మెన్ టీ .సి .వరుణ్, రాష్ట్ర కార్యదర్శి తాతమాశెట్టి నాగేంద్ర మరియు కడప జిల్లా నాయకులు జి.వి.రమణ పాల్గొన్నారు,. కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త డా.హరిష్ మాట్లాడుతూ రాష్ట్రము లోనే అత్యధికముగా సభ్యత్వ నమోదు పులివెందుల నుంచే జరగాలని పిలుపునిచ్చారు. టీ.సి వరుణ్ మాట్లాడుతూ పవన్కళ్యాణ్ అభిమానులు, జనసైనికులు పులివెందుల నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్నారని, ప్రతి జనసైనకుడు ఒక యోధుడు లా పనిచెయాలని, అత్యధికంగా సభ్యత్వ నమోదు చేపించి పులివెందుల జనసైనికుల సత్తా చాట్టాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిదిలోని అన్ని మండలాల జనసైనికులు పాలుపంచుకున్నారు. ముఖ్యలుగా ఈడపులపాయ జయచంద్ర, లక్ష్మణ్, దేవా, మనోజ్, శ్యాం, నాగేంద్ర, సుదీర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లికార్జున, నాగులాగుట్ట పల్లె నాగమల్లయ్య, మొదలగు నాయకులు పాల్గొన్నారు..

## తాగునీటి సమస్యను పరిష్కరించాలి

**- సిపిఐ మండల కార్యదర్శి కొమ్ము ఓబులేసు**



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామంలోని దళితవాడలో తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొన్నదని, సిపిఐ మండల కార్యదర్శి కొమ్ము ఓబులేసు తెలిపారు. శుక్రవారం దళితవాడలోని మహిళలతో కలిసి ఖాళీ బిందెలతో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజులో ఒక 10 నిమిషాలు మాత్రమే నీటి సరఫరా జరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు గంటల తరబడి బిందెలతో నీటి కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది అని అన్నారు. ఉన్న బోరులో సక్రమంగా నీరు రాక, కరెంటు సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు స్పందించి ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వపు ప్రాథమిక బాధ్యతని గుర్తించి వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంద కృష్ణయ్య, నరేష్, ఇందిరమ్మ, నాగమ్మ, ఓబులేసు,తదితరులు పాల్గొన్నారు

## 120 మందికి పరీక్ష సామగ్రి పంపిణీ

**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** మండల కేంద్రంలోని బాలికల బాలుర ఉన్నత పాఠశాలలో బాలురకు 63 మంది బాలికలకు 57 మందికి విద్యార్థి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని ప్రాణదాత సేవా సమితి ఆధ్వర్యంలో ఎంఈఓ పుల్లయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాణదాత సేవా సమితి సభ్యులు ప్రొద్దుటూరు నారాయణరెడ్డి, సునీల్, రాజు, శివారెడ్డి, అలాగే పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అడుగులు

- పదో తరగతి విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ
- నియోజకవర్గంలోని 52 ప్రభుత్వ పాఠశాలల్లో 2,378 మంది విద్యార్థులకు ప్రోత్సాహం
- శాసనమండలి సభ్యుల భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి విద్యా సంకల్పం.
- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సంస్కరణల స్ఫూర్తితో ముందుకు..



**పులివెందుల - సూర్య వాస్తవం :** విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవు తున్న విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు పులివెందుల నియోజకవర్గంలో ఒక విశిష్ట కార్యక్రమం నిర్వహించబడింది. శాసనమండలి సభ్యులు శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, వారి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి పులివెందుల మున్సిపాలిటీ, వేముల మరియు తొండూరు మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని (ప్యాడ్లు, పెన్నులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ ముఖ్యాంశాలను:

**విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చారని ఆమె కొనియాడారు. ముఖ్యంగా "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం" ద్వారా ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందించడమే కాకుండా, సెంట్రల్ కిచెన్స్ వంటి ఆధునిక వసతులతో పాఠశాలల రూపురేఖలను మారుస్తున్నారని తెలిపారు. ప్రతి నిరుపేద విద్యార్థి ఉన్నత చదువులు చదవాలన్నదే లోకేష్ అంతిమ లక్ష్యమని ఆమె గుర్తుచేశారు. విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచేందుకు ఉమాదేవి ఒక కీలక ప్రకటన చేశారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో నియోజకవర్గంలోని 52 పాఠశాలల నుంచి ఉత్తమ ఫలితాలు సాధించి, మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ?10,000 నగదు బహుమతిని అందజేస్తామని ప్రకటించారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలి. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని పులివెందుల పేరును నిలబెట్టాలి." అని ఆమె ఆకాంక్షించారు. మాజీ కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జా మైసూర రెడ్డి వేముల మరియు తొండూరు మండలాల ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొమ్మ శివ శంకర్, తాళ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# పారిశుధ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో నేటి నుంచి స్వచ్ఛ రథం పర్యటన

## - ఎంపీడీవో అధికారి పి.శ్రీనివాస రెడ్డి



**సింహాద్రిపురం– సూర్య వాస్తవం :** సింహాద్రిపురం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో నేటి నుంచి స్వచ్ఛ రథం కార్య క్రమాన్ని ప్రారంభించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం,ఈ రథం ద్వారా ప్రతి గ్రామంలోని గృహాల నుండి పొడి వ్యర్థాలను సేకరించి,నిబంధనల మేరకు ప్రజలకు అవసరమైన సరుకులను అంద జేయడం జరుగుతుందని,ఈ కార్యక్రమం నేటినుంచి మార్చి 31వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు.గృహాల నుండి పొడి వ్యర్థాల సేకరణ మరియు అవగాహన లక్ష్యంగా,గ్రామ పంచాయతీ కార్యదర్శులు మరియు ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణలో ఈ స్వచ్ఛరథం కార్యక్రమం నిర్వహించబడుతుందని, గ్రామస్తులందరూ తమ ఇళ్లలోని పొడి వ్యర్థాలను స్వచ్ఛ రథానికి అప్పగించి,ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీఓ కోరారు.రథం వచ్చే ముందు రోజు గ్రామాల్లో చాటింపు (దండోరా) ద్వారా ప్రజలకు సమాచారం అందించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు,సచివాలయ సిబ్బంది చురుగ్గా పాల్గొనాలని తెలియజేశారు.

# సిబ్యాల గ్రామంలో రామాలయాలకు స్థల సేకరణ



**అన్నమయ్య బ్యూరో– సూర్య వాస్తవం :** రాయచోటి నియోజకవర్గం సిబ్యాల గ్రామంలో ఘనంగా రామాలయాల నిర్మాణానికి స్థలాల పరిశీలన కార్యక్రమం రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నుంపల్లి రాంప్రసాద్ రెడ్డి గ్రామ స్తులతో మాట్లాడి చేశారు. కొత్తగా మంజూరైన రామాలయాలలో ఒక గువ్వల హరిజనవాడ గొర్లవాండ్లపల్లి సిద్ధారెడ్డి గారి పల్లి సిబ్యాల హరిజనవాడ హిందూ మనోభావాల దెబ్బ తినకుండా రాయచోటి నియోజకవర్గంలో దేవాలయాల నిర్మాణానికి కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి గౌరవనీయులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సారథ్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అనునం పల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రయత్నంతో గ్రామములో రామాలయాలు మంజూరయ్యాయి గ్రామస్తులు మార్కెట్ కమిటీ చైర్మన్ కి మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి పవన్ కళ్యాణ్ కి లోకేష్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు

# నారాయణ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఎక్స్ పో



**కదిరి - సూర్య వాస్తవం :** పట్టణంలోని నారాయణ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల భౌతిక శాస్త్ర ,రసాయన, జీవశాస్త్ర తదితర సంబంధిత శాస్త్రాల పరిశోధనలను శుక్రవారం ఘనంగా నిర్వ హించారు, నారాయణ పాఠశాలల ఏజీఎం రమేష్ బాబు ఆధ్వర్యంలో పాఠశాల ల ప్రిన్సిపల్ పఠాన్ సర్ఫరాజ్ ఖాన్ పర్యవేక్షణలో శుక్రవారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొమ్మిదవ తరగతి ఎనిమిదో తరగతిలో విద్యార్థిని విద్యార్థులచే పరి శోధనలు నిర్వహించి ఆరు ఏడు తరగతుల విద్యార్థిని విద్యార్థులు ప్రేక్షకులుగా వీక్షించారు. ఈ ప్రయోగాలను ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు సైన్స్ పరిజ్ఞానాన్ని ప్రయోగాల ద్వారా నిర్వహించి వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు, రానున్న సైన్స్ డే కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు, అనంతరం ఉత్తమ పరిశోధనలు, ప్రయోగాలను ప్రదర్శించిన విద్యార్థిని ,విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు, ఈ కార్య క్రమంలో నారాయణ పాఠశాల అక్కడ మీకు డీన్ జి విష్ణువర్ధన్ రెడ్డి, ఏవో జక్రియ, ప్రోగ్రామ్ ఇన్చార్జి రెడ్డి హరిత, సాఫ్ట్ స్కిల్స్ శ్వేత, వైస్ ప్రిన్సిపల్ కృష్ణవేణి అధ్యాపకులు దినేష్ ,విద్యార్థుల విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గవిమఠం చంద్రమౌళీశ్వర స్వామి రథోత్సవం

**ఉరవకొండ - సూర్య వాస్తవం:** ఉరవకొండ పట్టణంలో చంద్రమౌళీశ్వర స్వామి అమ్మవార్ల రథోత్సవం గురువారం గవిమఠం పీఠాది పతులు జగద్గురు చెన్నబసవరాజేంద్ర ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఉరవకొండ పట్టణ ప్రజలు, ఉరవకొండ చుట్టప్రక్కల గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామీవారి మొక్కులు తీర్చుకున్నారు స్థానిక తెలుగుదేశం.

జనసేన, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఉరవకొండ సిఐ మహానంది ఎస్ఐ జనార్ధన ఆధ్వర్యంలో భక్తులకి ఎటువంటి అవాంచనియ సంఘటనలు జరగకుండా గ్రామోత్సవం జరిగింది.





# ఈత సరదా - యువకుడు మృతి



**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల రింగ్ రోడ్డు అంబకపల్లె రోడ్డు సమీపంలో ఉన్న కాలువలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని చిన్న రంగాపురం గ్రామానికి చెందిన నాగరాజు వయసు 16 సంవత్సరాలు కలిగిన బాలుడు ఈతకు వెళ్లి మృత్యువాత పడిన సంఘటన స్థానికులు గమనించి హుటాహుటిన ఫైర్ సిబ్బందికి తెలియజేయగా ఘటన స్థలానికి ఫైర్ అధికారులు చేరుకొని బాలుని మృతదేహాన్ని వెలికి తీయడం జరిగింది. అనంతరం పులివెందుల అర్బన్ సీఐ సీతారాం రెడ్డి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమాస్టర్ తరలించారు. పిల్లవాడు మృతి పట్ల కుటుంబ సభ్యులు శోకసంద్రంలో ఆవేదన చెందడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు

## - ఆర్థిక అక్షరాశ్యతపై అవగాహన సదస్సు

## - అర్బన్ ఎస్సై మధుసూదన్ రెడ్డి

**పులివెందుల రూరల్ - సూర్య వాస్తవం :** ప్రజలు ఆర్థిక లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాలను అడ్డుకోవడం సాధ్యమవుతుందని పులివెందుల అర్బన్ ఎస్సై మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.పులివెందుల మునిసపాలిటీ పరిధిలోని ఎర్రగుడిపల్లిలో శుక్రవారం మధ్యాహ్నం ఆర్థిక అక్షరాశ్యత అవగాహన కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. ప్రజల్లో బ్యాంకింగ్ లావాదేవీలు, ఆర్థిక భద్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో అర్బన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి,కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ శ్రీనివాసులు,మెప్మా కార్యాలయం నుంచి సి.ఓ మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు వివిధ కీలక అంశాలపై ప్రజలకు దిశానిర్దేశం చేశారు.ఇటీవల కాలంలో పెరుగుతున్న 'డిజిటల్ అరెస్ట్' పేరిట జరుగుతున్న సైబర్ నేరాలు,ఫోన్ కాల్స్ ద్వారా జరిగే ఆర్థిక మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ మధుసూదన్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం మరియు బ్యాంకులు అందిస్తున్న వివిధ రకాల సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ గురించి,వాటి వల్ల కలిగే ప్రయోజనాలను కెనరా బ్యాంకు మేనేజర్ వివరించారు. ఆన్‌లైన్ పేమెంట్స్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించడం జరిగింది. అపరిచిత వ్యక్తులకు ఓటిపి లు చెప్పకూడదని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని అధికారులు ఈ సందర్భంగా కోరారు.



# ప్రాధాన్యత పనులపై ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలి

## - జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్






**తిరుపతి - సూర్య వాస్తవం :** అన్ని నియోజక వర్గాలు, జిల్లాకు సంబంధించిన ప్రాధాన్యత పనులపై సమీక్షించి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు డిఆర్ఓ నరసింహులు, తిరుపతి ఆర్టీవో రామ్మోహన్, జిల్లా పంచాయతీ అధికారిని సుశీలాదేవితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ అన్ని నియోజకవర్గాలు, జిల్లా కు సంబంధించిన ప్రాధాన్యత పనులపై జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, నగర పాలక సంస్థ కమీషనర్ మౌర్య, ఆర్ డి ఓ లు, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని నియోజకవర్గాలు, జిల్లాకు సంబంధించిన ప్రాధాన్యత పనులపై సమీక్షించి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించా లని తెలిపారు. ఆర్ అండ్ బి ,ఇరిగేషన్, తుడా, మున్సిపల్ కార్పొరేషన్ తదితర శాఖలకు సంబంధించిన ప్రాధాన్యత గల పనులకు సంబంధించి రోడ్డు నిర్మాణ పనులు, ఇరిగేషన్ పెండింగ్ పనులు, పరిశ్రమలకు సంబంధించిన ప్రాజెక్ట్స్ ల భూసేకరణ, రైల్వే , జాతీయ రహదారుల ప్రాజెక్టు పనులు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పెండింగ్ పనులు, తదితర దీర్ఘకాలిక పెండింగ్ పనులు వివరాలు ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుందని త్వరితగతిన సిద్ధం చేసి పంపేలే చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడ్కో ఈఈ దేవిక, సిపిఓ కలెక్టరేట్ ఏవో, సెక్షన్ సూపరిండెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వద్దు - పర్యావరణం ముద్దు



**వేముల - సూర్య వాస్తవం :** స్వచ్ఛతా పక్షోత్సవాలు ఫిబ్రవరి 16 నుండి 28 వరకు యూసీఐఎల్, తుమ్మలపల్లిలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 27న యుసిఐఎల్, తుమ్మలపల్లి చుట్టుపక్కల ఉన్న విద్యాలయాల్లో ప్లాస్టిక్ వద్దు - పర్యావరణం ముద్దు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా ర్థులకు ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాలను వివరించి, ప్రతి విద్యార్థికి స్టీల్ వాటర్ బాటిళ్లను పంచారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో స్వచ్ఛత పరిశుభ్రత గురుంచి వివరిస్తూ, ప్రతి అంగన్వాడీ కేంద్రానికి, పాఠశాలకి స్వచ్ఛత కిట్లు పంపిణీ చేశారు. యూసీఐఎల్ జీఎం సుమన్ సర్కార్ అదేశాలతో ఈ కార్యక్రమంలో రాజు. ఇ చీఫ్ సూపరింటెండెంట్ (మెకానికల్), మునీర్ అహ్మద్, సూపరింటెండెంట్ (ఎలక్ట్రికల్),ఎన్. వి.రాజేష్, సూపరింటెండెంట్ (మెకానికల్), గణేష్ శంకర్, అడిషనల్ సూపరింటెండెంట్ (ఎలక్ట్రికల్), బి. తారకేశ్వర రావు,డిప్యూటీ మేనేజర్ (పర్సనల్), ఓ. వాసు దేవా రెడ్డి, జి ఎఫ్ ఎం (మైన్స్), జి. కిషోర్, హెల్పేర్–బి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యుసిఐఎల్ అధికారులు, అంగన్వాడీ టీచర్లు , ఇతరులు చురుకుగా పాల్గొన్నారు.




# చిరు- పవన్.. మార్కెట్‌లో టాప్ ఎవరు?

అలా ఓటీటీలో పవన్ సినిమా అంటే స్పెషల్ ఎంగేజ్మెంట్ ఉంటుందని ప్లాట్ ఫామ్స్ గుర్తించాయి. చిరంజీవి, పవన్ కళ్యాణ్.. వీరిలో ఒకరు దశాబ్దాలుగా బాక్సాఫీస్ ను శాసిస్తున్న మెగాస్టార్ అయితే.. మరొకరు తన స్పెషల్ స్టైల్ తో యూత్ హృదయాలను గెలుచుకున్న పవర్ స్టార్. థియేటర్ల వద్ద ఇద్దరికీ సమానంగా క్రేజ్ ఉన్నప్పటికీ, ఓటీటీ మార్కెట్ విషయంలో మాత్రం ఇంట్రెస్టింగ్ డిఫరెన్స్ కనిపిస్తోంది. ప్రస్తుతం ఆ విషయంపై సోషల్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. నిజానికి చిరంజీవి సినిమాలు విడుదలైతే కుటుంబ ప్రేక్షకులు థియేటర్లకు క్యూలు కడతారు. ఆయన నటించిన చిత్రాలు వరుసగా భారీ వసూళ్లు సాధిస్తూ రూ.300 కోట్ల క్లబ్ లోకి చేరిన అనేక సందర్భాలు ఉన్నాయి. దీంతో ఆయన సినిమాలకు ఓటీటీ హక్కులు కూడా భారీగా అమ్ముడవుతాయని అంతా భావిస్తారు. కానీ పరిస్థితి మాత్రం వేరుగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే చిరంజీవి చిత్రాల డిజిటల్ హక్కులు సాధారణంగా రూ.40–50 కోట్ల మధ్య ఫైనల్ అవుతున్నాయని సమాచారం. బాక్సాఫీస్ రేంజ్ తీసుకుంటే ఇది కొంత షాకింగ్ గానే అనిపిస్తుంది. అదే సమయంలో పవన్ కళ్యాణ్ విషయానికి వస్తే మాత్రం లెక్కలు వేరుగా కనిపిస్తున్నాయి. ఆయన సినిమాలకు విడుదలకు ముందే ఓటీటీ సంస్థలు భారీగా పోటీ పడుతున్నాయి. ముఖ్యంగా ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్ ఫ్లిక్స్ పవన్ సినిమాలపై స్పెషల్ ఇంట్రెస్ట్ చూపుతోంది. ప్రస్తుతం ఆయన నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రానికి దాదాపు రూ.80 కోట్లకు పైగా చెల్లించి డిజిటల్ హక్కులు దక్కించుకున్నట్లు ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. ఆ రేంజ్ డీల్ టాలీవుడ్‌లో హాట్ టాపిక్ గా మారింది. దీనికి ప్రధాన కారణం పవన్ కళ్యాణ్ కు ఉన్న డైహార్డ్ ఫ్యాన్ బేస్ అని వినికిడి. ఎందుకంటే ఆయన సినిమాలు థియేటర్లలోనే కాదు, ఓటీటీలో కూడా రిపీట్ వ్యూయింగ్ సాధిస్తాయి. యూత్, ఓవర్సీస్ ఆడియన్స్, సోషల్ మీడియా ట్రెండ్.. అన్నీ కలిసి ఆయన సినిమాలకు డిజిటల్ ప్లాట్ ఫామ్ లలో భారీ వ్యూయర్ షిప్ తీసుకువస్తున్నాయి. అలా ఓటీటీలో పవన్ సినిమా అంటే స్పెషల్ ఎంగేజ్మెంట్ ఉంటుందని ప్లాట్ ఫామ్స్ గుర్తించాయి. అందుకే ముందుగానే పెద్ద మొత్తాలు చెల్లించి హక్కులు సొంతం చేసుకుంటున్నాయి. ఇక మరో ప్రముఖ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో కూడా స్టార్ హీరోల చిత్రాల కోసం పోటీ పడుతున్నప్పటికీ, పవన్ సినిమాల విషయంలో నెట్ ఫ్లిక్స్ టాప్ లో ఉంది. ఏదేమైనా చిరంజీవి, పవన్ ఇద్దరికీ ఆడియన్స్ లో ఫుల్ క్రేజ్ ఉన్నా, ఓటీటీ రేసులో మాత్రం పవర్ స్టార్ టాప్ లో ఉన్నారని చెప్పాలి.

## 2న 'పెద్ది' సెకండ్ సింగిల్..

రామ్ చరణ్, బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా సినిమా 'పెద్ది'. ఈ చిత్రానికి సంబంధించి క్రేజీ అప్‌డేట్ ఒకటి బయటికి వచ్చింది. ఈ చిత్రం నుండి సెకండ్ సింగిల్ 'రై రై రారా'ని మార్చి 2న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. సుమారు 1000 మంది డ్యాన్సర్లతో అత్యంత భారీ స్థాయిలో ఈ ఇంట్రడక్షన్ సాంగ్‌ని చిత్రీకరించినట్లు తెలుస్తోంది. ఆస్కార్ విజేత ఏ.ఆర్.రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 30, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో కన్నడ నటుడు శివరాజ్ కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ, దివ్యేందు శర్మ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.





## కివీస్‌పై ఇంగ్లండ్ థ్రిల్లింగ్ విన్..

# పాకిస్థాన్ శిబిరంలో సంబరాలు!

- టీ20 వరల్డ్ కప్‌లో న్యూజిలాండ్‌పై ఇంగ్లండ్ ఉత్కంఠ విజయం
- కివీస్ ఓటమితో సెమీస్ రేసులో నిలిచిన పాకిస్థాన్
- 160 పరుగుల లక్ష్యాన్ని 19.3 ఓవర్లలో ఛేదించిన ఇంగ్లీష్ జట్టు
- చివర్లో మెరిసిన విల్ జాక్స్, రెహాన్ అహ్మద్
- పాక్, శ్రీలంక మ్యాచ్ ఫలితంపై ఆధారపడ్డ కివీస్ సెమీస్ భవితవ్యం

టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా జరిగిన ఓ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ఇంగ్లండ్ చేతిలో న్యూజిలాండ్ ఓటమి పాలైంది. ఈ ఫలితం పాకిస్థాన్ శిబిరంలో ఆనందాన్ని నింపింది. ఈ మ్యాచ్‌లో గెలిచి ఉంటే న్యూజిలాండ్ నేరుగా సెమీ ఫైనల్‌కు అర్హత సాధించేది. కానీ ఇంగ్లండ్ చేతిలో ఓడిపోవడంతో కివీస్ సెమీస్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. దీంతో వారి భవితవ్యం పాకిస్థాన్, శ్రీలంక మధ్య జరగబోయే మ్యాచ్ ఫలితంపై ఆధారపడి ఉంది. ఇప్పటికే ఈ గ్రూప్ నుంచి ఇంగ్లండ్ సెమీస్ చేరింది. రెండో బెర్తు కోసం న్యూజిలాండ్, పాక్ రేసులో ఉన్నాయి. రేపటి పోరులో పాక్ భారీ తేడాతో శ్రీలంకపై గెలిస్తే, మెరుగైన రన్ రేట్ ఆధారంగా న్యూజిలాండ్ ను వెనక్కినెట్టి సెమీస్ బెర్తు సొంతం చేసుకుంటుంది.

ఇవాళ కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. గ్లెన్ ఫిలిప్స్ (39), టిమ్ సీఫెర్ట్ (35) రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్, విల్ జాక్స్, రెహాన్ అహ్మద్ తలో రెండు వికెట్లు పడగొట్టారు.

అనంతరం 160 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్, ఆరంభంలోనే రెండు కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే, టామ్ బాంటన్ (33), శామ్ కరన్ (24) ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. చివర్లో విల్ జాక్స్ (18 బంతుల్లో 32 నాటౌట్), రెహాన్ అహ్మద్ (7 బంతుల్లో 19 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌తో మరో మూడు బంతులు మిగిలి ఉండగానే జట్టును విజయతీరాలకు చేర్చారు. న్యూజిలాండ్ బౌలర్ రచిన్ రవీంద్ర 4 ఓవర్లలో కేవలం 19 పరుగులిచ్చి 3 వికెట్లు తీసినా ఫలితం లేకపోయింది. ఈ విజయంతో గ్రూప్ 2 సెమీస్ రేసు మరింత ఆసక్తికరంగా మారింది.



## మాదకద్రవ్యాల వినియోగంపై డ్రోన్లతో

# నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి

- జిల్లాలో కూల్ లిప్ అనే నికోటిన్ పదార్థాన్ని వినియోగించకుండా చర్యలు చేపట్టాలి
- ఎన్జీవోల సమన్వయంతో డి-అడిక్షన్ కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్




**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:** మాదకద్ర వ్యాధి వినియోగంపై డ్రోన్లతో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని, మాదకద్రవ్యాల వినియోగంపై జీరో టోలరెన్స్ తో కలిపి కఠిన చర్యలు చేపట్టాలని జిల్లాలో కూల్ లిప్ అనే నికోటిన్ పదార్థాన్ని వినియోగించకుండా చర్యలు చేపట్టాలని ఎన్జీవోల సమన్వయంతో డిఎడిక్షన్ కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం మదనపల్లి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ తో కలిసి పోలీస్, రెవెన్యూ, విద్య, వైద్య, ఎక్సైజ్, తదితర అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ కమిటీ సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాదకద్రగాలపై జిల్లాలో చేపడుతున్న వివిధ అవగాహన కార్యక్రమాలను, డ్రోన్లను వినియోగించుకొని చేపట్టిన కార్యక్రమాలు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. అన్నమయ్య జిల్లాలోని పాఠశాలలు కళాశాలలలో మాదకద్రకాలపై సుమారు 600కు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని 3ఎ రన్ లాంటి కార్యక్రమాలు నిర్వహించా మని వీటిని గ్రామాల స్థాయిలో కూడా నిర్వహిస్తున్నామన్నారు. 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదులు చేయవచ్చన్న అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మదనపల్లిలో వ్యసన విముక్తి కేంద్రం (అవ-ూాఃఎఅప్ఠఅశీఅ) ఏర్పాటు చేయడం అవసరం ఉందని జిల్లా కలెక్టర్కు వివరించగా దీనిపై వెంటనే చర్యలు చేపట్టాలని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అధికారులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. డ్రోన్లను వినియోగించుకొని మాదకద్రవ్యాలను వాడే వారిపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. శిక్షణ పొందిన కుక్కలను వినియోగించుకొని బస్సు స్టేషన్స్ వంటి ప్రాంతాలలో గంజాయిని వాడే వారిని మరియు రవాణా చేసే వారిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ కార్యక్రమం ద్వారా పాఠశాలలు మరియు కళాశాలల వద్ద మాదకద్రవ్యాల వినియోగాన్ని రూపుమాపేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. ఇటీవల ఒక పాఠశాల వద్ద కూల్ లిప్ అనే నికోటిన్ పదార్థాన్ని అమ్ముతుండగా పోలీసులు గుర్తించారని తమిళనాడు ప్రభుత్వం ఇటీవలే కూల్ లిప్ ను నిషేధించిందని జిల్లా ఎస్పీ కలెక్టర్కు వివరించగా అన్ని పాఠశాలలు మరియు విద్యాసంస్థలలో కూల్ లిప్ నికోటిన్ పదార్థాన్ని నిషేధించే విధంగా చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. ఈగల్ వ్యవస్థ వజ్రప్రహార అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలన పై వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఇటీవలే ముఖ్యమంత్రివర్యులతో సమావేశంలో మాదకద్రగాల నిర్మూలన గురించి చర్చించడం జరిగిందని మాదక ్ద్రవ్యాల పై జీరో టోలరెన్స్ ఉండాలని ముఖ్య మంత్రి సూచించినట్లుగా పేర్కొన్నారు.

పూర్తిస్థాయిలో డి అడిక్షన్ కేంద్రం ఏర్పాటు అయ్యేంతవరకు జిల్లాలోని ఎన్జీవో లతో మాట్లాడి డి-అడిక్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మానసిక ఆరోగ్య కార్యక్రమాన్ని అమలు చేయాలని, మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని కౌన్సిలింగ్ అనంతరం తమ ఇంటికి పంపిన తర్వాత వారిపై దృష్టి పెట్టి మళ్లీ బానిసలు కాకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీనికి అనుగుణంగా పోలీస్ రెవెన్యూ వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ఎస్ హెచ్ ఓ లు ఈగల్ క్లబ్ సభ్యులతో సమన్వయం చేసుకొని మాదకద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించాలన్నారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమం పై గోడపత్రికను జిల్లా కలెక్టర్ఆవిష్కరించారు.







## కన్నుల పండుగగా శివపార్వతుల కల్యాణోత్సవం

**వేంపల్లె – సూర్యవాస్తవం:** మండలంలోని నందిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ నందీశ్వరాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించినట్లు ఆలయ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా చివరి రోజు ప్రతిష్టాచార్యులు కనుమళ్ళ సత్యనారాయణ శర్మ మరియు వారి అర్చక బృందం నేతృత్వంలో శివపార్వతుల కల్యాణోత్సవం తాలమేలాల నడుమ అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగగా నిర్వహించామని తెలిపారు. అశేష జనాల నడుమ వేద మంత్రోచ్చారణతో కల్యాణోత్సవం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మాంగల్యధారణ, తలంబ్రాలు, హారతి మంత్రోచ్చారణలతో నిర్వహించారు. చివరగా స్వామివారికి నీరాజనం సమర్పించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు. బ్రహ్మంగారిమఠం పీఠాధిపతి శ్రీ గిరిజానంద స్వామి వారు ఆలయంలో నందీశ్వరుని దర్శించుకుని హారతి అర్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే వేంపల్లి మండలం తహసిల్దార్ హరినాథ్ రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత బ్రహ్మ శ్రీ డా.ఎల్వీ.గంగాధర శాస్త్రి చే గీత గాన, ప్రవచనాలు నిర్వహించారు. అనంతరం భక్తులకి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేల సంఖ్యలో భక్తులు పూజాలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారని వారు తెలిపారు.

## గండి దేవస్థానంలో బహిరంగవేలం

**- కార్య నిర్వహణ అధికారి పట్టెం గురుప్రసాద్**



**వేంపల్లె – సూర్య వాస్తవం:** గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు స్వామివారి కళ్యాణ కట్ట నందు సమర్పించు తలనీలాలు మరియు కొబ్బరి చిప్పల పోగుచేసుకునటకు గల హక్కులకు షీల్డ్ టెండర్లు మరియు బహి రంగ వేలం నిర్వహించారు. నీ బహిరంగ వేలం పాటలో మొదట కొబ్బరి చిప్పలు పోగుచేసుకుని హక్కును18,20,000లకు కే.రామ గంగిరెడ్డిరెడ్డి వేంపల్లి మండలం కుప్పాలపల్లి గ్రామం వారు హెచ్చు పాట పాడటం జరిగింది. తరువాత తలనీలాలు ప్రోగ చేసుకొని హక్కునకు బహిరంగ వేలం నందు పి. ఆదినారాయణ రెడ్డి సికింద్రాబాద్ 90,00,000 లకు పాట పాడడం జరిగింది. కానీ షీల్డ్ టెండర్ నందు మదర్ హుమేస్ హెయిర్ ఎంటర్ప్రైజెస్ (సికింద్రాబాద్) వారు, వారి కంటే ఒక లక్ష ఎక్కువగా 91,00,000-లకు పాట పాడడం జరిగింది. కనుక వారి పేరును మొత్తము టెండర్ను రాయడం జరిగింది. ఈ టెండర్ పర్యవేక్షణకు తనిఖీదారులు, దేవాదాయ శాఖ వారు, దేవస్థానం మాజీ ఛైర్మన్ కల్లూరి వెంకటస్వామి, దేవస్థాన ప్రధాన అర్చకులు కేసరి స్వామి, చక్రాపేట ఏపీజీబీ బ్యాంకు సిబ్బంది,ఆర్కే వ్యాలీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో వాసవి మాతా ప్రాకారోత్సవం

**వేంపల్లె – సూర్య వాస్తవం:** స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శుక్రవారం శ్రీ వాసవి మాతాకు ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో పంచామృతాభిషేకం, కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం పూజల్లో భాగంగా రాత్రి ఆలయంలో వాసవి మాతను పీఠంపై కొలువు తీర్చి భుజాలపై పెట్టుకుని ప్రాకారోత్సవం చేశారన్నారు. ఆలయంలో ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో లలితా సహస్రనామావలి, వాసవి అష్టోత్తరాలు పటించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# అసత్యాల అంధకారంపై సత్యపు సింహగర్జన : నెలవల

- కుటుంబ గౌరవాన్ని కించపరిస్తే క్షమించం
- నిరూపిస్తే రాజకీయాలకు వీడ్కోలు - ధైర్యసవాల్
- అభివృద్ధిని ఆపలేక అపవాదుల అస్త్రం
- మహిళా విజయాన్ని జీర్ణించుకోలేని అసూయ రాజకీయాలు
- ప్రజల విశ్వాసమే మా జీవనాధారం
- కుటుంబాన్ని చీల్చే కుట్రలకు కఠిన హెచ్చరిక
- సత్యం మా ఆయుధం... ఆత్మగౌరవం మా శక్తి
- కుటుంబంపై దుష్ప్రచారాలు ఆపాలి
- భావోద్వేగంతో నెలవల సుబ్రహ్మణ్యం హెచ్చరిక
- నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకోవడం తగదు



**నాయుడుపేట – సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా సూళ్లూరు పేట నియోజకవర్గంలో గత కొద్ది రోజులుగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కుటుంబంపై జరుగుతున్న అసత్య ప్రచారాలపై మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, తమ కుటుంబాన్ని ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుని కొందరు అసాంఘిక శక్తులు దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "నేను కానీ, నా పెద్ద కుమారుడు నెలవల రాజేష్ కానీ, నా చిన్న కుమారుడు నిలవల రంజిత్ కానీ ఎక్కడైనా ఏ అధికారి వ్యవహారంలోనైనా, ఏ ప్రభుత్వ అంశంలోనైనా జోక్యం చేసుకున్నామని మీరు నిరూపించండి. ఒక ట్రక్కు ఇసుకైనా చెన్నైకి తరలించామని ఆధారాలతో చూపండి. నిజం ఉంటే ప్రజల ముందే సమాధానం చెబుతాను" అంటూ ఆయన మీడియా మిత్రులకు సవాల్ విసిరారు.

**కుటుంబాన్ని మానసికంగా వేధిస్తున్న కుట్రలు**

ఇప్పటికే తమ కుటుంబంలో విభేదాలు సృష్టించి, పెద్ద కుమారుడు తిరుపతికి వెళ్లే పరిస్థితి తీసుకువచ్చారని, చిన్న కుమారుడు కూడా నివాసం మార్చుకోవాల్సి వచ్చిందని భావోద్వేగంతో పేర్కొన్నారు. "మా కుటుంబాన్ని విడదీసి, మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇది రాజకీయ ప్రతీకారం తప్ప మరొకటి కాదు" అని ఆయన గళం కంపించారు.

**వైసీపీ ప్రభుత్వ కాలంలోనే 29 మంది సర్పంచ్ల విజయం**

వైసీపీ ప్రభుత్వ హయాంలోనే సూళ్లూరుపేట నియోజకవర్గంలో 29 మంది సర్పంచ్లను తెలుగుదేశం పార్టీ తరఫున గెలిపించిన ఘనత తమదేనని ఆయన గర్వంగా పేర్కొన్నారు. "ప్రజల నమ్మకం, కార్యకర్తల కష్టమే ఈ విజయానికి కారణం. అది మా కుటుంబం పార్టీ పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనం" అని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సమగ్రంగా ఆలోచించి, 29 మంది సర్పంచులు ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన నాయకుడిగా తనను గుర్తించారని గుర్తుచేశారు. "పార్టీ విజయం కోసం నెలవల సుబ్రహ్మణ్యం అవసరమని అప్పట్లో నాయకత్వం నమ్మింది. కానీ నా వయస్సును దృష్టిలో ఉంచుకుని, నా కూతురు డాక్టర్ నెలవల విజయశ్రీకి అవకాశం ఇచ్చారు" అని తెలిపారు.

**నియోజకవర్గ చరిత్రలో తొలి మహిళా విజయగాథ**

డాక్టర్ నెలవల విజయశ్రీ విజయం నియోజకవర్గ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందని, ఓజీల నుంచి తడ వరకు ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలో కార్యకర్తలు, ప్రజలు విశ్వాసంతో ఓటు వేసి ఘనవిజయం అందించారని చెప్పారు. "ఆ విశ్వాసానికి మా కుటుంబం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది" అని వినమ్రంగా పేర్కొన్నారు.

**అసూయతో చేస్తున్న అబద్ధపు ప్రచారాలు**

"నా కూతురు ఎదుగుదల చూసి అసూయ పడుతున్నవారే ఈ అబద్ధపు ప్రచారాలకు పాల్పడుతున్నారు. మా కుటుంబంలో చిచ్చు పెట్టి రాజకీయ లాభం పొందాలనుకుంటున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం" అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు.

**భావోద్వేగానికి లోనైన సుబ్రహ్మణ్యం**


తన కూతురు రాజకీయ ప్రగతికి తానే అడ్డుగా ఉంటే ఇంట్లో ఉండనని, అది కూడా ఇబ్బందిగా భావిస్తే తాను ఆత్మహత్యకైనా సిద్ధమని భావోద్వేగపూరితంగా అన్నారు. ఆయన మాటల్లో కనిపించిన ఆవేదన, బాధ, ఆగ్రహం సమావేశంలో ఉన్న వారిని కదిలించింది.

**"ప్రజలే తీర్పు చెప్పాలి"**

అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు ఎంత చేసినా, చివరికి ప్రజలే నిజాన్ని గ్రహిస్తారని, తమ కుటుంబం నియోజకవర్గ అభివృద్ధికే అంకితమై ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. "మా కుటుంబ గౌరవాన్ని కాపాడుకోవడం కోసం చివరి శ్వాస వరకు పోరాడుతాను" అని ఘాటుగా హెచ్చరించారు. రాజకీయ వేడిలో భావోద్వేగాల జ్వాలలు రగులుతున్న సూళ్లూరుపేటలో, ఈ ప్రకటనతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

# నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు చేయండి

**- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**



**తిరుపతి – సూర్య వాస్తవం :** నగరంలో 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ కారణంగా పైపులైన్లలో ఎక్కువ భాగం పాడైపోయాయ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీని వాసులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళారు. శుక్రవారం ఉదయం అసెంబ్లీలో క్వశ్చన్ అవర్ లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నూతన యూజిడి ఆవస్యకతపై మాట్లాడారు. ముప్పయ్ ఏళ్ళ కిందట ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ డ్రేనేజి వ్యవస్థ కారణంగా పలు చోట్ల పైపులు పగిలి పోవడంతో డ్రైనేజీ నీరు రోడ్లపై పొంగుతున్నదని ఆయన తెలిపారు. కావున అమృత్ 2.0 పథకం లేదా యూఐడి ఎఫ్ కింద తిరుపతిలో నూతన అండర్ గ్రౌండ్ డ్రేనేజి వ్యవస్థను ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. నగర విస్తీర్ణం భారీగా పెరిగినందున నగరంలో 151 కి.మీ కొత్త లైన్లు, 59 కి.మీ రీమో డలింగ్తో కలిపి మొత్తం 210 కి.మీ నెట్వర్క్ ఏర్పాటుకు 248 కోట్లు, 42 వేల ఇళ్లకు కనెక్షన్ల కోసం 36 కోట్లు నిధులు అవసరమని ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ స్పందిస్తూ కొత్త యూజిడి నిర్మాణ ప్రతిపాదన ప్రస్తుతానికి లేదని పాత లైన్ల మార్పుకు దశల వారీగా మార్చిలో టెండర్లు పిలవనున్నట్లు తెలిపారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )